PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్ర సచిత్ర వార పత్రిక
చందా వివరాలు

	పోస్టుద్వారా రూ.పై.	పోస్టుద్వారా రూ.పై.
సంవత్సర చందా	26-00	31-20
అర్ధ సంవత్సరం	13-00	15-60
3 మాసములు	6-50	7-80

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక దినపత్రిక చందా వివరాలు
విజయవాడనుండి మాత్రం (ఆదివారపుటంతోసహా)

	పోస్టుద్వారా రూ.పై.	పోస్టుద్వారా రూ.పై.
సంవత్సరం చందా	64-50	73-00
అర్ధ సంవత్సరం	32-25	36-50
3 నెలల చందా	16-50	18-25
నెల చందా	5-50	6-25

ఉదయం *** విజయవాడ శనివారం 17-2-1973 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 308, 6 పుటలు వెల 16 పైసలు ఎక్సైజ్‌డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

304233

పార్లమెంటుసమావేశంరోజుఆంధ్రప్రాంతమంతటాహర్తాల్‌బంద్

సంయుక్త కార్యాచరణ సమితి పిలుపు: అన్ని పోలీస్ స్టేషన్‌ల వద్ద ఆరోజు పికెటింగ్‌కు నిర్ణయం

ఆర్.టి.సి. బస్సులు సహా అన్ని రవాణా సర్వీసులు కొనసాగనివ్వాలని తీర్మానం: రైళ్లు మాత్రం నిరవధికంగా కదలనివ్వరాదని ఆదేశం

(స్వకీయ విలేఖరి) గుంటూరు, ఫిబ్రవరి 16: సంయుక్త కార్యాచరణ సంఘం నిన్న కారంచేడులో శ్రీ నడింపల్లి నరసింహారావు అధ్యక్షతన సమావేశమై పార్లమెంటు సమావేశం అయ్యేరోజున అనగా 19న ఉదయం 6 గంటలనుండి రాష్ట్ర మంతటా అన్నిరకముల రవాణాలు సహా పూర్తి బంద్‌చేయాలని నిర్ణయించారు. ఆ రోజు అన్ని పోలీసు స్టేషన్‌లవద్ద జట్టుకు 5గురు చొప్పున పికెటింగ్ చయ్యాలని నిర్ణయించారు

రైళ్లు నిరవధికంగా ఆపివేయాలని తీర్మానించారు, నేటి నుండి మరల నిర్ణయించేవరకు 19 తేదీ తప్ప అన్నిరకాల సర్వీసులు—ఆర్. టి. సి. బస్సులతో సహా కొనసాగనివ్వాలని తీర్మానించారు,

బ్యాంకులు సోమ, మంగళ, గురు, శుక్రవారములు పనిచేయునిమ్రత్రభుత్వ వ్యవహారములుమాత్రం చెయ్యనివ్వకూడదని తీర్మానించారు. పొగాకు కొనుగోలు ఏర్పాట్లు వెంటనే చెయ్యాలని తీర్మానించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం, గౌతు లచ్చన్న గారలు, శ్రీ బి. వి. సుబ్బారెడ్డిని కలుసుకుని భవిష్యత్కార్యక్రమాన్ని నిర్ణయించుటకు అధికారమివ్వారు. వాహనాలు తిరుగుటకు వీలుగా వాహనపన్నులు డిపాజిట్‌లద్వారా చెల్లించవచ్చునని అన్నారు. బియ్యం తదితర అత్యవసర సరుకులు రవాణా సాఫీగా కొనసాగించాలని తీర్మానించారు. పార్లమెంటు సభ్యులకొరకు ఆంధ్ర ఉద్యమవివరాలను ఒక పుస్తకరూపంగా తెచ్చుటకు సర్వశ్రీ ఎ. శిరాములు, ఎం. వి. రామమూర్తి, కె. రాజారావులతో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఢిల్లీ వెళ్ళిన మాజీమంత్రుల చర్చలవల్ల కాంగ్రెస్‌వారు తమపార్టీ సభ్యులుగా వెళ్లారని అన్నారు. ప్రతిపక్ష సభ్యులు మాత్రం తమ అసంతృప్తి వెల్లడించారు.మాజీమంత్రులు సాగి సూర్యనారాయణరాజు, చల్లా సుబ్బరాయుడు మాత్రం ఈ సమావేశానికి వచ్చారు. ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి నేటి ఉదయం 10గంటలకు శ్రీ తెన్నేటి అధ్యక్షతన సమావేశమై సంయుక్త కార్యాచరణ సమితి చేసిన తీర్మానాలన్నీ ఆమోదించారు. అన్ని సేనలు బ్రిగేడ్‌లు అన్నియూ ఒకే బానర్ కిందకు వచ్చి ఇప్పుడు చేస్తున్న కృషి ద్విగుణీకృతం చేయాలని కేంద్ర కార్యాచరణ సమితి కోరింది. పోలీసు కాల్పులు, మహిళలపై సి.ఆర్.పి. అత్యాచారాలను తీవ్రంగా ఖండించారు.

మాచెర్ల కాల్పులలో గాయపడినవ్యక్తి మృతి

హైదరాబాదు, ఫిబ్రవరి 16 : మాచెర్ల పోలీస్ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన మరో వ్యక్తి నిన్న గుంటూరు జనరల్ ఆసుపత్రిలో మృతి చెందినట్టు ఇవాళ ఇక్కడకు అందిన అధికార సమాచారం ద్వారా తెలుస్తోంది. దీనితో మాచెర్ల కాల్పులలో మృతుల సంఖ్య ఐదుకు పెరిగింది.

చిత్తూరు జిల్లా పుత్తూరుపోలీస్‌స్టేషన్ వద్ద పికెటింగ్ జరిపిన తొమ్మిదిమందివిద్యార్థులను నిన్న అరెస్టు చేశారు.

శ్రీకాకుళం జిల్లా పొక్కిలిలో లారీలను అడ్డగించి టాందాలు వసూలు చేస్తున్నఅయిదుగురు విద్యార్థులను నిన్న అరెస్టు చేశారు.

గూడ్సు రైలుకు కొద్దిలోతప్పినప్రమాదం

హైదరాబాదు, ఫిబ్రవరి 16 : రైలు మార్గంలో గస్తీ తిరుగుతున్న జవాన్లు అప్రమత్తంగా వ్యవహరించడంవల్ల నిన్నఅప్పికట్లు—నిడుచర్లోలు మధ్య గూడ్సురైలు ప్రమాదం నివారింపబడినట్లు నేడిక్కడకు అందిన అధికార సమాచారం ద్వారా తెలుస్తున్నది.

కొంత మంది ప్రత్యేక ఆంధ్ర ఆందోళనకారులు రైలు మార్గంలో ఫిష్‌ప్లేటులు తొలగించడానికి యత్నిస్తున్న తరుణంలోగస్తీ దళం అక్కడకు వచ్చి ఆందోళనకారుల యత్నాలను విఫలం చేసినట్లు తెలుస్తున్నది.

పిఠాపురం వద్ద రైలు పంతెనకు నిప్పు

విజయవాడ, ఫిబ్రవరి 16 : నేటి తెల్లవారు జామున ఆందోళనకారులు రక్షణమధ్య రైల్వేలో రాజమండ్రి—వాల్తేరు సెక్షన్‌లోని పిఠాపురం—గొల్లప్రోలు స్టేషన్‌ల మధ్య ఒక వంతెనకు నిప్పు పెట్టారు.

అక్కడ కాపలా ఉన్న వ్యక్తిని ఆందోళనకారులు కొట్టినట్టు కూడా తెలిసింది.వాలుగు స్లీపర్లను వారు దగ్ధంచేశారు. రైల్వేసిబ్బంది మంటలను ఆర్పివేసినట్టు ఇవాళ డివిజనల్ కార్యాలయానికి అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

విజయవాడ — బందరు రైలుమార్గంపై 16 వ తేది పట్టపగలు ఆందోళనకారులు విజయవాడలో సత్యనారాయణపురం వద్ద రైలుపట్టాలు పెరికివేసిన దృశ్యం.
ఆందోళనకారులు రైలుమార్గంపై పెట్టిన అవరోధాలను కూడా చూడవచ్చును.

విజయవాడ - సత్యనారాయణపురం మధ్య రైలు పట్టాల పెరికివేత

(3 వ కాలం తరువాయి)

రాష్ట్రాన్ని గూర్చి మాట్లాడవచ్చునన్నారు.

రాజా సాగి సూర్యనారాయణరాజా ఇవాళ గుంటూరునుండిహైదరాబాద్ వచ్చారు. కారంచేడులో కేంద్ర కార్యాచరణ సమితివారు బంద్‌ను తగ్గించాలని,ఫిబ్రవరి 19 వమాత్రం బంద్ చేయాలని తీర్మానించారని శ్రీ రాజా చెప్పారు.

పౌరులకు ఇబ్బంది అయే పనులు ఏవీ చెయ్యరాదని అయన అన్నారు.

సిబ్బందిని తీసుకు పోయే రైలుకారును పికెటర్‌ల దిగ్బంధం

కొన్ని వందల మంది స్త్రీ పురుషుల అరెస్ట్

విజయవాడ, ఫిబ్రవరి 16 : రైల్వే సిబ్బందిని వారు నివసిస్తున్న కాలనీ నుంచి, వారివారి పనుల నీదకు రైలుకారులోపోయుటకు పోలీసు సహాయంతో తీసుకు వెళ్లటానికి నేడు అధికారులు చేసిన ప్రయత్నం విఫలమైంది.

ఆందోళనకారులు ఉధృతంగా పికెటింగ్ చేశారు.దానికితోడుగా రైలుపట్టాలపై సిబ్బందిని తీసుకు వెడుతున్న రైలుకారుపోకుండా అడ్డంకులు పెట్టారు. కొంత మేర రైలు పట్టాలను పీకివేశారు. రైలు మార్గంపై చాలాచోట్ల నట్లు, బోల్టులు తొలగించారు.

రైల్వే సిబ్బందిని వసించే కాలనీ విజయవాడ బందరు రైలు మార్గం ప్రక్కనే సత్యనారాయణపురం రైల్వేస్టేషన్‌కు దగ్గరగా ఉన్నది. రైల్వే కార్యాలయాలకు లుక్కడ నుంచి విజయవాడ పెద్ద స్టేషన్‌కు సిబ్బందిని తీసుకు వెళ్లటానికి రైల్వే అధికారులు నేటి ఉదయం సాయుధ కాపలాగల రైలుకారును పంపించారు కాని,అప్పటికే మొత్తం మూడు ఫర్లాంగుల రైలు మార్గాన్నిఆందోళనకారులు స్త్రీలు, పురుషులు, బాలురు,బాలికలు సహా ఆక్రమించేసుకున్నారు. కొన్ని వందల మంది పికెటింగ్ చేసే వారైతే కొన్ని వేల మంది ఈ

(మిగతా 5వ పేజీలో)

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు

తెలంగాణాలో జన్మించిన వారికి ముల్కీ వర్తించదు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : ముల్కీ అనేది పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలో జన్మించినవారికి వర్తించనట్లు, కాని తెలంగాణా ప్రాంతానికి లేదా నిజాం డోమినియన్‌కు వెలుపల గల ప్రాంతంనుంచి అనగా పంజాబు, కేరళ, బెంగాల్ లేక దేశంలోని మరే ఇతర రాష్ట్రంనుంచి వచ్చినవారికే వర్తిస్తుందని 1 (బ) నిబంధనలో (3వ నిబంధనతో కలిపి చదివితే) వున్న నిర్వచనంగా కనిపిస్తున్నదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పోబుల్ రెడ్డి తీర్పు చెప్పారు.

ఢిల్లీ చర్చల సరళిపై బి. వి. కి వివరించే యత్నం

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సంఘం అధ్యక్షులు శ్రీ బి. వి.సుబ్బారెడ్డి కి ఢిల్లీలో జరిగిన చర్చలు వివరుపరచడానికి యత్నిస్తున్నామని పోజీ మంత్రి శ్రీ పి.ఐసిరెడ్డి ఇవాళ పత్రికల వారికి చెప్పారు.

కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శర్మ ఆహ్వానంపై వారు ఢిల్లీ వెడితే కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రధాన మంత్రి ప్రభృతులలో ప్రత్యేక

మిగతా 8 వ కాలంలో

కాంగ్రెసుకు 7 గురు తెలంగాణా ఎమ్. పి. ల రాజీనామా

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాదు, ఫిబ్రవరి 16 : తెలంగాణాలోని ఏడుగురు పార్లమెంటు సభ్యులు కాంగ్రెసు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి చేసిన రాజీనామా లేఖలను ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ పోరం అధ్యక్షుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడు డాక్టర్ జి. ఎస్. మేల్కోటే ద్వారా కాంగ్రెసు అధ్యక్షునికి పంపారు.

రాజీనామా చేసిన ఎం. పి.లు, డాక్టర్ జి. ఎస్. మేల్కోటే, శ్రీ ఎం. ఎం. హాషిమ్, శ్రీ మల్లికార్జున్, శ్రీ భీష్మదేవ్, శ్రీ వి. తులసీరామ్, శ్రీ కె. రామకృష్ణారెడ్డి, శ్రీ ఆర్.రామేశ్వరరావు.

కాంగ్రెసు అధ్యక్షునికి వ్రాసిన లేఖలో డాక్టర్ చెన్నారెడ్డి క్రింది విధంగా తెలియజేశారు:—

"ఈ బాధాకరమైన నిర్ణయానికి రావడానికి గల కారణం తెలిసినదే.

ప్రత్యేక రాష్ట్రం కోసం తెలంగాణా ప్రజల చిరకాల వాంఛితాన్ని గురించి పార్టీ అధిష్టానవర్గానికి తెచ్చిచెప్పడానికి శక్తివంచన లేకుండా కృషి చేశాము. కాని ఇంతవరకు మా కృషి ఫలించనందుకు విచారపడుతున్నాము ప్రజల కోర్కెను మన్నించి మా పోరం కార్యవర్గం మాకీ చర్యను అంగీకరించింది.

కాంగ్రెసు అధిష్టానవర్గం త్వరలో సముచిత చర్యలు తీసుకోగలదని ఇప్పటికీ ఆశిస్తున్నాను. ఆలస్యమైతే ప్రమాదకర పరిణామాలు వస్తాయి. ప్రజలలోఅసహనం పెరుగుతున్నది

డాక్టర్ చెన్నారెడ్డి ఈ లేఖ ప్రతినిధ్రధాన మంత్రికి కూడా పంపారు.

పాపిరెడ్డి సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : ప్రత్యేక రాష్ట్రసిద్ధాంతాన్ని గుర్తించి, ఒక ప్రతినిధుల బృందాన్ని విజయవాడ, గుంటూరు, కర్నూలు వంటి పట్టణాలకు ప్రజాభిప్రాయాన్ని తెలసుకొనడానికి పంపడం మంచిదని రాజ్యసభ సభ్యుడు బెజవాడ పాపిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్క కాంగ్రెస్ పార్టీవారితో సర్దుబాట్లు చేసుకుంటే చాలదన్నారు.

తెలంగాణా ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమ్మె

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని తెలంగాణా నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు, సిబ్బంది తెలంగాణా రాష్ట్రసాధన కోసరం నిన్నటి సమ్మె ప్రారంభించారు. ఈ సమ్మె 13 రోజులపాటు ఈ నెలాఖరుదాకా జరుగుతుంది.

తెలంగాణా కలాశాలల పాటశాలల అధ్యాపకులు ఉపాధ్యాయులు ఈనేపథ్యంలో నాలుగు రోజుల సమ్మె ప్రారంభించారు. తెలంగాణా నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఖ్య ఒకటిన్నర లక్షపైగా వుంటుంది. ఉపాధ్యాయులు అధ్యాపకుల సంఖ్య 50 వేలు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనకోసరం మూడు లక్షలమంది ప్రభుత్వోద్యోగులు 70 రోజులుగా సమ్మెలో ఉన్నారు.అధికారిక సర్వాలకు అందిన ప్రకారం సచివాలయంలో 15 శాతం తెలంగాణా సిబ్బంది మినహా హాజరయ్యారు. శాఖాధిపతుల కార్యాలయాల్లో దాదాపు పూర్తిగానే సిబ్బంది సమ్మెలో పాల్గొన్నట్లు చెబుతున్నారు. తెలంగాణా సిబ్బంది గూడా సమ్మె చేయటంతో ప్రభుత్వ పని

(మిగతా 3వ పేజీలో)

—: ఆహ్వానము :—

శ్రీ వానపీ కన్యకాపరమేశ్వరి ఆర్ట్స్, సైన్సు అండ్ కామర్సు కాలేజి కమిటి, - మార్కాపురం - (ప్రకాశం జిల్లా)

మాచే నిర్మింపబడిన కళాశాల నూతన భవనముల ప్రవేశ మహోత్సవము తేది 19-2-1973 సోమవారము ఉ. 9-30ని లకు జరుగును కావున మా కళాశాలకు విశేషముల వొసగిన దాతలు, అధ్యాపకులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు, సహృదయులందరు రావలసినదిగా ఆహ్వానించుచున్నాము.

ప్రారంభకులు : డా డి జగన్నాథరెడ్డి M.D., F A. M. S, M C. (Peth
(వైస్ చాన్సలర్, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయము, తిరుపతి)

అధ్యక్షులు : శ్రీ ఐ వి చలపతిరావు M. A M Ed.
(డిప్యూటి డైరెక్టర్, ఉన్నత విద్యా విభాగము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము)

తంతి తపాలా సౌకర్యములు సరిగా లేనందున దీనినే వ్యక్తిగత ఆహ్వానముగా భావించవలెనని కోరడమైనది.

యక్కలి బాలరత్నం, ప్రెసిడెంటు. ఇమ్మిడిశెట్టి సోమశేఖరరెడ్డి అడ్వకేటు, సెక్రటరీ & కరస్పాండెంటు.

ఆహ్వానము

స్వర్గీయ పి ఎస్. ఆర్. వి. కె. రంగారావుగారి పుత్రిక
(దొమ్మేరు జమీందారు, పశ్చిమ గోదావరి జిల్లా)
చి. సౌ. కమలతో
నా వివాహమునకు మిత్రులకు, బంధువులకు
నా హృదయపూర్వక ఆహ్వానము
తేది : 21-2-1973 (బుధవారము)
సమయము రాత్రి గం 4-53 నిముకు (తెల్లవారితే గురువారము)
వివాహ వేదిక : దొమ్మేరు (కొవ్వూరుకు 4 మైళ్లు, ప. గో. జిల్లా)
తపాలా సౌకర్యములు లేనందున అందరికీ ఆహ్వానములు పంపలేకపోతిమి. కాబట్టి దీనినే ఆహ్వానముగా భావించి తామెల్లరు దయచేయ ప్రార్థన. ఇట్లు మీ
మిత్రసాదు 16 2 73 } యం. జోగేంద్రనాథ్ చౌదరి, రంగరాయ వైద్య కళాశాల, కాకినాడ.

ఉపనయన, పెండ్లి పిలుపు

నా సోదరుడు చి॥ శ్రీమంతరావుల చిరాలలో ఉపనయనం
ముహూర్తం : 19—2—73 ఉదయం గం. 10-20 లకు
చిలకలూరిపేట వా. శ్రీ దివ్వెల కృష్ణమూర్తిగారి జ్యేష్ఠ పుత్రిక
॥నసౌ॥ అక్కివెంకట గురురత్నమహారిని ఇచ్చి శ్రీమంతరావుల
కన్యాదాత స్వగృహములో వివాహము:
ముహూర్తము : 22-2-73 రాత్రి గం. 8-10 వి.లకు
తపాలా సౌకర్యములు లేనందున బంధు మిత్రులు ఎల్లరూ దీనినే ఆహ్వానముగా మన్నించి సపరివారముగా రా ప్రార్థన.
చుండూరి జయరాం
(చుండూరి యానాదిశెట్టి కంపెనీ, చీరాల

దంతములను పీకివేయవద్దు

* చిగుళ్లను బలముచేసి వానిని సంరక్షించండి
* యీ సాటిలేని అవకాశమును అంగీకరించండి
* నమ్మకం కుదిరిన తరువాతనే డబ్బు ఇవ్వండి

దంతములు జీవితాంతము వరకుఉండవలసినవి. వానిని జాగ్రత్త పరచడము మరియు సంరక్షించడం అంటే మీరు దంతధావనం మాత్రం చేస్తే చాలదు. దంతముల ఆరోగ్యమునకు చిగుళ్ళప్రధానమైనవి. కాబట్టి దంతములసంరక్షణచిగుళ్లను పదిలపరచుటపై ఆధారపడి ఉంటుంది. అందుచేత సాధారణంగా అందరు అనుకొనేట్లు దంతములే గాక, చిగుళ్ళు మీ సంపూర్ణ సంరక్షణ పొందవలసి ఉన్నవి.

ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యము జరిగినా, అందుకు ఫలితము బలహీనమైన చిగుళ్ళనానిద్వారా అమితమైనవోప్రిరక్తశ్రావము, దుర్వాసన, వాపు, అంటువ్యాధి, కదలికల సంభవిస్తాయి. మీరు 'కొనోరా' ఉపయోగించినారంటే మీ దంతములను పీకించివేయవలసిన విషమస్థితికి మీరు రానక్కరలేదు.

'కొనోరా' ఒక ప్రత్యేకమైన చూర్ణం. ఆయుర్వేదవిధానము ద్వారా తయారైనది. ఇది ప్రజాదరణపొంది పౌడర్ (డస్ట్)& కాస్మెటిక్స్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి వారిచే ఉత్పత్తి చేయబడినది. తీవ్రమైన బాధ, రక్తశ్రావము, దుర్వాసన, వాపు, అంటువ్యాధి, కదులుడు దంతములకు అత్యుత్తమైన చికిత్స విధానము 'కొనోరా' విక్రయం ప్రారంభించినది మొదలు అనేకులకు లాభదాయకమైనది. ఇలా వాడినవారందరు ఖాయమైన ఖాతాదారులైరి. మీకు గల దంత సంబంధమైన బాధలన్నింటిని తొలగించుటకు మీకొక నిర్దిష్టమైన నివారణోపాయము మీ సమీపమందే ఉన్నపుడు అవసరముగా మీ రెందుకు బాధపడవలెను. సంతృప్తికరమైన వాడుకదారులు ద్వారా అందుకొనబడిన అనేక కృతజ్ఞతా ప్రశంసలే ఈ 'కొనోరా' పై వారికి గల నమ్మకమును ఋజువు చేస్తున్నది. ఇలా వాడిన వారందరు పొరబాటుపడి ఉండరుగదా !

కొనోరా కాన్‌క్ ఎలా వాడవలెను

కొనోరాకాన్‌క్‌తో రోజుకు రెండు సార్లు క్కొక్కమారు 10 నిమిషములు వరకు మెల్లగా మీ దంతములను చిగుళ్లనురుద్దవలెను. ఆటుపైన 10 నిమిషములవరకు క్కే ఉంచి, ఆ మీద నీటితో పుక్కలింపండి. రోజుకురెండుమార్లు ఇలాచేయండి. ఇలా చేయుటవలన మీ దంతనిర్మాణమునకంతటికి ఆరోగ్యము, బలము చిచ్చును. పొద్దిమార్లు ఇట్లు చేయగానే మీ దంతములు చిగుళ్లు మంచి ఫలితం ఇచ్చుటను మీరు గుర్తించగలరు. మీ చిగుళ్లు రంగు వచ్చి దృఢమగును. దంతములు ప్రకాశించును. ఇదివరకెప్పుడు లేనట్టి కొత్త దనము మీ నోరు పొందును.

మేము ఉచితముగా ఇచ్చే సాటిలేని మా నమూనా పుచ్చుకొను అవకాశము ఉపయోగించుకొని, సంతృప్తి పొందండి.

ఈ సాటిలేని విధానమును ఉపయోగించుకొను పద్ధతి: 8 దినములకు సరిపడగల ఉచిత శాంపిల్‌నకు మరియు నిండు సైజు 'కొనోరా' సీసాకు మీ అర్డరు పంపండి. మొదట ఉచితముగా పంపబడిన శాంపిల్ వాడండి. దానియొక్క ప్రయోజకత్వమును అనుభవించిన తరువాత పూర్తి సైజు సీసాను ఉపయోగించుటకు ప్రారంభించండి. మీకు సంతృప్తి కలుగని ఎడల ఇంకా మూత తెరువని పెద్దసీసాను అలాగే మాకు పంపించి, రు 9లు తిరుగు జమ పొందండి. మీ అర్డర్లను ఈక్రింది అడ్రసుకు పంపండి.

Beliram Chimanlal & Co. (Dept APT), 308 Princess Street. P. O Box 2190 Under Flyover Bombay-2.

ఉచిత శాంపిల్‌తో కూడిన 'కొనోరా' బేలీరామ్ చిమన్‌లాల్ & కంపెనీ వారిచే మాత్రమే తమ కౌంటర్ వద్ద రు. 9 వంతునను, లేక పోస్టల్ ద్వారా అయిన ఎడల వి. పి. పి. గాను రు. 12 వంతునను, ఇండియాలో ఎవ్వటికైననూ పంపబడును. పూర్తి సైజునకు పంపబడిన అర్డరుతో మాత్రమే ఉచిత శాంపిలు పంపబడును.

స్థానికస్టాకిస్టులు:—ఈక్రింది స్టాకిస్టుల నుండి కూడా 'కొనోరా' రు.9 మరియు స్థానిక పన్నులు చెల్లించి పొందవచ్చును.

మద్రాస్ : తమిళనాడుకు డిస్ట్రిబ్యూటర్లు:—ది సీమర్స్ కెమికల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, 2/81 లాయిడ్స్‌రోడ్, మద్రాసు—6, బెంగుళూరు : ది పౌలర్ స్టోర్స్ (రిజి స్టర్డ్) మల్లేశ్వరం, బల్లారి : శ్రీ మంజూనాథ్ స్టోర్స్, బ్రాహ్మణవీధి, హైదరాబాద్ : కథియవార్ స్టోర్స్, అబిడ్‌రోడ్, కాకినాడ : శ్రీరామదాస్ మెడికల్ స్టోర్స్, మసీదు వద్ద కరీంనగర్ : శ్రీనివాస జనరల్ స్టోర్స్ గాంధినగర్, సికిందరాబాద్ : కథియవార్ స్టోర్స్, ఎం. జి. రోడ్, విశాఖపట్నం: ఏ. నాగరాజు & బ్రదర్స్, బ్రాడ్‌వే యెదుట 27—4—50, పెంబర్‌తోట్ట, మద్రాసు నగరము: ఎ. హబీబుహమ్మద్ మూసా & సన్సు, 273,ఎన్.ఎస్.పి. బోస్ రోడ్,జార్జిటౌన్, నిల్ (ఫెడ్ ఫార్మసీ,25, మవుంట్‌రోడ్, (కోర్స్ & క్రోర్), అజ కార్నర్, పెల్లా పూర్, విక్టరీ ఫన్సీస్టోర్సు. 107/2, కే. హెచ్. రోడ్, అయనావరం, శ్రీరామ్‌ఫార్మసీ,86,సాండిబజారు,టిపనగర్.

ఉత్తర ప్రత్యుత్తరాలన్ని మీ ఇంగ్లీషులోనే వ్రాయవలెను.

నిగ్రహంతో ప్రకటనలు చేయాలి: కేంద్ర నాయకులకు గాదం కమలాదేవి విజ్ఞప్తి

జాతీయవాద, ఫిబ్రవరి 16: ఆంధ్రలోవిధ్వంసకాండకు పూర్తి బాధ్యత కేంద్ర నాయకులందే నని, దగ్ధం చేయబడిన రైల్వే స్టేషన్‌ల పోస్టాఫీసుల పునర్నిర్మాణం ఖర్చుతో జరుగదని ఆయా శాఖల కేంద్ర మంత్రులు చేసిన ప్రకటనలు ప్రజలను మరింత రెచ్చగొట్టడానికే దోహదం చేయగలవని శాసన సభ్యురాలు శ్రీమతి గాదం కమలాదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీమతి కమలాదేవి తమ ప్రకటనలో ఇంకా ఇలా తెల్పారు.

"కేంద్ర నాయకులు ఇప్పటికైనా సంయమంతో ప్రకటనలు చేయాలి. పరిస్థితులు అదుపు తప్పడానికి ప్రజావాహిని కట్టలను తెంచుకుని ప్రవహించడానికి ముఖ్య కారణం కేంద్రప్రభుత్వ ఉదాసీన వైఖరియే. వారు ఈ నాడు పవతిత్రల్ని ప్రేమతో ఆంధ్ర వాయకులను కేంద్రానికి ఆహ్వానించి ఆలింగనం చేసుకుంటున్నారు. కాని ఇది ధృత రాష్ట్ర కౌగిలి అని ఆంధ్ర నాయకులు ప్రజలు గ్రహించారు. చర్చలు,సంప్రతింపులు, సూచనలు,పరిష్కారమార్గాన్వేషణలు ప్రత్యామ్నాయ పరిష్కార పద్ధతులు మున్నగు దీర్ఘకాలిక కార్యక్రమాల ద్వారా కాలవిలంబన చేస్తూ, పోతే ఉద్యమం దానంతట అదే సద్దుమణిగి పోతుందని కేంద్ర నాయకులు ఇప్పటికీ భావించటం చూస్తే వారి రాజకీయ పరిజ్ఞాన లేమికి నిదారంపవలసి వస్తుంది. పరిస్థితులు ఇంకా అధ్వాన్నం కాకముందే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం ఉభయ ప్రాంతాల వారికి కేంద్రానికి శ్రేయస్కరం.

ఈ నాటి ఉద్యమాన్ని ఏ మహత్తర శక్తి అనలేదు. సి. ఆర్. పి. ,ఎస్. ఎ. పి.మిలిటరీ దళాలతో ఉద్యమాన్ని అణిచివేయాలనుకోవడం కేవలం భ్రాంతి. కేంద్ర ప్రభుత్వం ఈ భ్రమను త్వరగా విడనాడడం అందరికీ శ్రేయస్కరం.

కాలహరణమూలకంగా ఎన్. జి. ఒ. లు తదితరులు జీతాలు లేక ఇప్పటికే పలు కష్టనష్టాలకు గురి అవుతున్నారు. ఇది అదనుగా తీసుకొని ఇంకా కొంతకాలం వంచనదింపులు రాయబారాలు. విజ్ఞప్తుల మూలకంగా కాలవిలంబన చేస్తే ఎన్. జి. ఒ. లు గత్యంతరం లేని పరిస్థితులలో పనులలోపికి తిరుగ ప్రవేశించగలరని కేంద్ర ప్రభుత్వం ఆశించడం ఆ రకమైన సలహాలు కేంద్రానికి చెప్పడం శుద్ధ అవివేకం. యావదాంధ్రజాతి ఎన్. జి. ఒ. లకు అండదండలుగా ఉన్నదని కేంద్రం ఎంతటి విపరీత, వివక్కర, సంక్లిష్ట పరిస్థితులను కల్పించినా ఆంధ్ర జాతి తమ ఆశయ సాధన కోసం లక్ష్య సిద్ధికోసం ఎదుర్కొని విజయాన్ని సాధించగలదని కేంద్రానికి సమైక్యతా వాదులకు విజ్ఞప్తి చేస్తున్నాము."

—:o:—

ప్రత్యేక ఆంధ్రకోసం రక్తాక్షరాలతో యువకుని విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 16: వీర కాకాని సేవాసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ బొప్పా వెంకటేశ్వరరావు అనే యువకుడు తన రక్తంతో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఒక విజ్ఞప్తి పత్రాన్ని వ్రాశారు. అందులో ఇలా వున్నది:

ఆంధ్రప్రాంతంలో ఇంతటి ప్రజా ఉద్యమం చెలరేగుతున్నా, శాంతియుతంగా ఉద్యమాన్ని నిర్వర్తించే వారిపై నిరంకుశత్వంగా కాల్పులు జరుగుతున్నా ఎందరో అమాయకులు ప్రాణాలు కోల్పోయినా భార్యా పిల్లల్ని వదిలి ఎక్కడో దూరంగా ఉన్న ఆంధ్ర మంత్రులు ఇకనైనా ఆంధ్ర ఉద్యమంలో చేరాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం తుపాకీ గుండులతో గుండెలను చీల్చినా అందుండి ప్రవించే ప్రతి రక్తాబ్దుపు జై ఆంధ్ర నినాదం చేస్తుందని ఆంధ్ర రాష్ట్రం వచ్చేవరకు ఆంధ్రులు విశ్రమించరని హెచ్చరిస్తున్నాను"

—:o:—

ఆనకాపల్లిలో మహిళలచే తహసీల్దారు ఘెరావో

ఆనకాపల్లి, ఫిబ్రవరి 16: ఆనకాపల్లిలో జైఆంధ్ర మహిళామండలి మహిళలు 800 మంది ఈ నెల 13 వ తేదీన తాలూకా తహసీలుదారు ను సమ్మెలో చేరవలసినదిగా కోరుతూ వినతిపత్రం సమర్పించారు. తహసీల్‌దారుకు, మహిళలకు తీవ్ర వాగ్వివాదం జరిగినది. పిమ్మట మహిళలు తహసీలుదారుచేత జైఆంధ్ర జెండా పట్టించి, జైఆంధ్ర నినాదం చెప్పించి ఆఫీసు మూసివేయించారు. సి. ఆర్. పి. దళాలు పున్నప్పటికీ ఎట్టి అవాంచనీయ పరిస్థితులు ఏర్పడలేదు.

—:o:—

బందరులో కాగడాల ఊరేగింపు

(స్వకీయ విలేఖరి)

బందరు, ఫిబ్రవరి 16: ఐక్య విద్యార్థి కార్యాచరణసమితిఆధ్వర్యాన విన్నర్‌రాతి శ్రీ బి. సాంబశివశాస్త్రి, సయ్యద్ గఫూర్ అనే ఇరువురు కాగడాలతో పట్టణం అంతా పరుగుతో వూరేగారు. వారి వెనుక 50 మంది సైకిళ్లతో విన్నవం ఆగదు, సాయుధ పోరాటం చేస్తాం. సి.ఆర్ పి. గోబాక్, అమర వీరులకు జోహార్ అనే నినాదాలు చేశారు.

సమైక్యవాదులకు హెచ్చరిక

స్థానిక ప్రముఖులు 31 మంది పేర్లతో నేడిక్కడ వెలువడిన ఒక కరపత్రం వెలువడింది. దీనిని ఉద్యమకారులు సమైక్యవాదుల ఎత్తుగడగా భావించి ప్రకటన దారులలో కొందరి ఇళ్లకు వెళ్లి హెచ్చరించారు.

శ్రీ కొడాలి ఆంజనేయులు ఇంటిలో మంచాన్ని బయట పడవేసి, ఆయనకు పనుపు పూసారు.

మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ మండలి శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి బెలిపోను వైర్లు కత్తిరించి ఆయన గడ్డి వాముకు నిప్పుపెట్టడం జరిగింది.

— — — o:o — — —

మద్రాసులో రాష్ట్రపతి

మద్రాసు, ఫిబ్రవరి 16: రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి తన సతీమణితో కలిసి ప్రత్యేక విమానం మీద బెంగుళూరునుంచి నిన్న ఉదయం ఇక్కడికి వచ్చారు. తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా ఆయనసతీమణి, ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి విమానాశ్రయానికి వచ్చి రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

తెలంగాణా ఉద్యోగుల సమ్మె

జయప్రదం చేయాలని వివిధ సంఘాల నాయకుల విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16: ఈనెల 16 నుంచి 19 వ తేదీవరకు జరిగే సమ్మెను తెలంగాణాఉపాధ్యాయులు జయప్రదం చేయాలని తెలంగాణా ఉపాధ్యాయుల కార్యాచరణ సమితి అధ్యక్షవర్గ సభ్యులు శ్రీయుతులు ఎ. శ్యామ్‌సుందర్, కె. జయశంకర్, కె. జనార్దన్‌రావులు నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

సమ్మె చేయరాదని గవర్నర్ సలహాదారుడు శ్రీ సరీన్ చేసిన విజ్ఞప్తిని వీరు నిరాకరించారు.

ప్రత్యేక తెలంగాణా సాధనకై ఉపాధ్యాయులు సమ్మెలో పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి శ్రీ సి. బసవరాజు విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక తెలంగాణా సాధనకు రేపటినుండి ఈనెలాఖరువరకు సమ్మె జరుపవలసిందిగా ఉద్యోగుల కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపును సమర్థిస్తూ, ఆంధ్రప్రదేశ్ గ్రామాభివృద్ధి అధికారుల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. ఆనంతరాములు ఖమ్మం ఇక్కడ ఒక ప్రకటన చేశారు.

రేపటినుంచి జరిగే సమ్మెను జయప్రదం చేయవలసిందిగా తెంంగాణా నాల్గవతరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ వోడయ్య ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

— — — :o:— — —

రాష్ట్రాల పునర్నిర్మాణం

జనసంఘ్‌పై మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి విమర్శ

ఉజ్జయిని, ఫిబ్రవరి 16: రెండవ రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘాన్ని జనసంఘ కోరడం చాలా ఆనందదాయకం వుందని, సాంఘిక వ్యవస్థను మెరుగుపరచడానికి తాము చేస్తున్న కృషినుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి ఇదొక ఎత్తు అని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేతీ ఇచ్చట విలేఖరుల సమావేశంలో వ్యాఖ్యానించారు. ఈ వివాదం ద్వారా జనసంఘం ప్రజలకు ఎలాంటి మేలును చేకూర్చలేదన్నారు.

జనసంఘం దేశంలో వీలిక శక్తులను ప్రోత్సహిస్తున్నదని, చివరకు మధ్యప్రదేశ్ విభజనను కూడా అది రెచ్చగొట్టవచ్చునని శ్రీ సేతీ ఆరోపించారు. అయితే వారిమాట వినడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు.

— — — :o:— — —

విజయవాడ తాలూకా గ్రామమునసబుల వితరణ

విజయవాడ, ఫిబ్రవరి 16: విజయవాడ నాల్గవ క్లాసు వుద్యోగులు జి. కోటేశ్వరరావు, పి. వెంకటేశ్వర్లు ఒలలా తెలియజేస్తున్నారు: రాష్ట్ర వంపు ఆదేశానుసారం గ్రామ మునసబులు సహాయ నిరాకరణోద్యమము జయప్రదమొనర్చుటతో పాటు మాకు యీ క్రింది విధముగా విరాళముయిచ్చి తోడ్పడినందుకు వారికి కృతజ్ఞతలు తెల్పుచు వాగ్దానములు యిచ్చిన ఇతర గ్రామ మునసబులను కూడ త్వరగా వారి వాగ్దానములు పూర్తి చేయుంచ గలందులకు కోరుచున్నాము.

విరాళము ఇచ్చినవారు— అంబటి చలపతి రావు గొల్లపూడి గ్రామములో సహాలు చేసి యిచ్చినవి 17 బస్తాల ధాన్యం, లొయ్యూరు గ్రామ మునసబు స్వయముగా 2 బస్తాలు, గ్రామములో సేకరించి యిచ్చినవి 2 బస్తాలు, దేవరపల్లి గ్రామాధికారులు రొఖం రు.200, రొత్ పల్లూరు, నార్త్ పల్లూరు గ్రామ మునసబులు రొఖం రు. 80 లు, తెన్నేరు గ్రామ మునసబు రు. 20 లు, వణుకూరు గ్రామాధికార్లు సహకారముతో రు. 160, పునాదిపాడు మునసబు 1 బస్తా ధాన్యం, గరికిపర్రు మునసబు 2 బస్తాల బియ్యం, పోరంకి మునసబు సహకారముతో రు. 200, ఈడుపుగల్లు మునసబు 1 బస్తా ధాన్యం, గుణదల మునసబు రు. 116, పటమట మునసబు రు. 116 లు, కానూరు మునసబుగారు 116 లు. 40 కుటుంబములకు పంచబడినవి.

—:o:—

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అంతరం

శ్రీ రంగా వివరణ

నిడుబ్రోలు, ఫిబ్రవరి 16: రైల్వే స్టేషన్లు, పంటెనలు, గిడ్డంగులు, రైళ్లు, ఇతర ప్రభుత్వ సంస్థలకు సైనికదళాలను, సాయుధ రిజర్వు పోలీసు దళాలను కాపలా పెట్టుకొనడాన్ని బట్టి ఆంధ్ర ప్రాంతంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య సృష్టించబడిన అంతరం వెల్లడవుతున్నదని శ్రీ ఎన్. జి. రంగా ఒక ప్రకటనలో అన్నారు.

ప్రజలలో ఏ చిన్నవర్గంవారుకూడా ప్రభుత్వాన్ని ఇలపరచడంలేదని ఆయన చెప్పారు.

సుమారు 15 మంది మహిళలు శ్రీమతి జి. సరోజినీదేవి నాయకత్వాన నే డిక్కడ వూరేగింపు జరిపారు. పొన్నూరు, వింతలపూడి, వల్లభరావుపాలెం, బోడిపాలెం, మునిపల్లె గ్రామాలనుంచి మహిళల వూరేగింపులు వచ్చి నిడుబ్రోలులోని వూరేగింపులో కలిశాయి. వీరందరూ జరిపిన సభలో శ్రీరంగా, డాక్టరు చంద్రమవులి ప్రభృతులు ప్రసంగించారు.

రౌండు టేబుల్ చర్చలు ప్రజల అభిప్రాయం వ్యక్తం చేయవు

కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్ర న్యాయవాదుల కార్యాచరణ సంఘం వారి హెచ్చరిక

విజయవాడ,ఫిబ్రవరి16: శ్రీ ఎం. వి. రామమూర్తి అధ్యక్షతను ఆంధ్ర న్యాయవాదుల కార్యాచరణ సమితి కార్యవర్గం సమావేశమై ఈ క్రింది తీర్మానాలను ఆమోదించింది.

కేంద్ర ప్రభుత్వపు పరస్పర విరుద్ధవిధానాలను అనగా ఒక ప్రక్క సంభాషణలకు సంప్రదింపులకు అహ్వానిస్తూ రెండోప్రక్క అనాగరికమైన కాల్పులు, లాఠీచార్జీలు,నిర్బంధాలు, డిటెన్షన్లు చేస్తూ ఉద్యమాన్ని అణచడానికి చేసే ప్రయత్నాలను కార్యవర్గము ఖండించింది.

న్యాయవాదులను నిర్బంధించి బాధ్యతయుతమైన న్యాయ సమ్మతమైన ప్రజాభిప్రాయము వ్యక్తపరచకుండా చేసే ప్రభుత్వపు నిష్ప్రయోజన ప్రయత్నాన్ని కార్యవర్గం గర్హించింది.

ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరన సమితి తదితర సంస్థలను ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితిలో చేరిపొమ్మని కార్యవర్గం కోరింది.

ప్రజలు వ్యతిరేకిస్తున్న సి. ఆర్. పి.ని ఆంధ్రలో దించడం! సి. ఆర్. పి. వారు జరిపిన దుండగాలపై మచునం వహించడం, ప్రజలపై కాల్పులు, లాఠీచార్జీలు, ప్రజలపై జరుపుతున్న అమానుష అకృత్యపు హింస, శాంతియుత పద్ధతిలో జరిగే ఉద్యమాన్ని నిరోధించడానికి వికృతిలో ఉద్రేకపరచే విధంగా అధికారులు ప్రవర్తించడం శాంతియుతంగా నిరాహారదీక్ష స్వీకరించిన వారి శిబిరాలను మిలటరీని వినియోగించి కూల్చించడం, పొందూరు, బారువాలలో కాల్పులు జరపడం అన్నీ కూడా ప్రభుత్వపు నీచ విధానాన్ని రుజువు చేస్తున్నాయి.

ఈ ఉద్యమంలో మహోజ్వల పాత్రవహించి త్యాగాలు చేసిన ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మొండివైఖరిని వదిలి దిగివస్తున్న పరిస్థితిలో కేంద్ర మంత్రులు, ప్రధాన మంత్రి, రాష్ట్రపతి తో ఇంటర్వ్యూ కోరేంతగా దిగజారిన మాజీ కాంగ్రెసు మంత్రుల వైఖరిని కార్యవర్గం తీవ్రముగా నిరసిస్తున్నది.కేంద్ర ప్రభుత్వ తాత్సార విధానానికి ప్రోత్సాహం కల్పించి ప్రజల బాధలనింకా పొడిగించడానికి వారి చర్య దోహదం చేస్తుందని కార్యవర్గం భావిస్తున్నది. ఢిల్లీ వెళ్లిన మాజీ కాంగ్రెసు మంత్రులు వారిపర్యవల్ల ఆంధ్రోద్యమాన్ని వెన్నుపోటు పొడిచినందున కార్యవర్గం వారి ప్రవర్తను ఖండిస్తున్నది.

ప్రత్యేకవాదుల ముసుగు తొడిగిసమైక్యవాదులుగా చలామణి అవుతున్నవారు నిజమైన ప్రత్యేక వాదులను బలహీన పరచే ఉద్దేశంతో చేస్తున్న అక్కత్యాలను కార్యవర్గం గమనిస్తూనే ఉన్నది. వారిఆట కట్టించవలసిందిగా కార్యవర్గం ప్రజలను కోరుతున్నది. ఏ రాజకీయ పక్షంగాని, సంఘంగాని తమ స్వార్థ ప్రయోజనాలకు ఉద్యమాన్ని వినియోగించుకుంటే ఆంధ్ర ప్రజలు సహించరని కార్యవర్గం అభిప్రాయపడుతున్నది.

ప్రత్యేకాంధ్ర నిర్మాణం సిద్ధాంతతీత్వా ఆంగీకరించేవరకు ఎట్టి సంభాషణలు, సంప్రతింపులు జరుగరాదని, ప్రత్యేక వాదులవాంచను నీరుగార్చె ప్రయత్నాలను ఎదుర్కొనడానికి జాగరూకులై ఉండాలని ప్రజలను కార్యవర్గం కోరుతున్నది.

పార్టీ ప్రభుత్వం ఒకటే అనే విధంగా వ్యవహరిస్తూ నియంతృత్వ సమాజానికి దారి తీస్తున్న ప్రస్తుత పాలకుక్క విధానాన్ని కార్యవర్గం తీవ్రంగా ఆక్షేపిస్తున్నది.

విద్యార్థులు, ఎన్. జి. వో.లు, డాక్టర్లు, గజెటెడ్ ఆఫీసర్లు, ఉద్యోగులతో సహా న్యాయవాదులు కూడా లేకుండా ఆంధ్రప్రదేశ్ విభజన విధానాన్ని గూర్చి నిర్ణయించడానికి జరపబడే రవుండుటేబిల్ కాన్ఫరెన్సులో నిజమైన ప్రజాభిప్రాయం వ్యక్తముగావని కార్యవర్గం వక్కాణిస్తున్నది.

భస్వుడున్న శాసన సభ యిప్పుడున్న పరిస్థితికి సమస్యలకు భిన్నమైన పరిస్థితులలో ఏర్పడినట్టిది గనుక, ఆంధ్ర ఏర్పరచడానికి నిర్ణయించిన వెంటనే కేంద్రప్రభుత్వం అసెంబ్లీని రద్దు పరచాలని తిరిగి ఎన్నికలు జరపాలని కార్యవర్గం కోరింది.

—:o:—

అనకాపల్లిలో నిరాహారదీక్ష

అనకాపల్లి, ఫిబ్రవరి 16: అనకాపల్లిలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు "జై—ఆంధ్ర మహిళా మండలి ఆధ్వర్యమున సుమారు 500 లకు పైగా మహిళలు సామూహిక నిరాహారదీక్షలు జరిపారు. గాంధి నగరంలో 150 మంది నరసింగరావుపేటలో 125 మంది , వేల్పుల వీధిలో 75 మంది కొండపల్లివారి వీధిలో 75 మంది, గవర పాలెంలో 75 మంది మహిళలు ఈ నిరశన దీక్షలో పాల్గొన్నారు.

—:o:—

సింధ్ రాష్ట్రానికి కొత్త గవర్నర్

రావల్పిండి, ఫిబ్రవరి 16: పాకిస్తాన్‌లో సింధ్ రాష్ట్ర గవర్నర్‌గాతొలిప్రధాని స్వర్గీయ లియాఖత్ అలీఖాన్ పతిమణి రీనా లియాఖత్ అలిఖాన్ గురువారం ప్రమాణం స్వీకరిస్తారని నిన్న ఇచ్చట ప్రకటించారు.

సింధ్ రాష్ట్ర గవర్నర్ పదవికి మిల్ రుబాల్ బక్ రాజీనామాచేసిన కొన్ని గంటలలోనే కొత్త గవర్నర్‌ను నియమించారు.

తంతి తపాలా ఉద్యోగుల సాధకబాధకాలు

విజయవాడ, ఫిబ్రవరి 16: రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్న ఆందోళన వల్ల ఏర్పడిన పరిస్థితి పట్ల ఆందోళనను వ్యక్తపరుస్తూ తంతి తపాలా పనివారికి వారి కుటుంబాలకు రక్షణ కల్పించవలసిందిగా తంతితపాలాసమ్యాసర్వసభ్య సమావేశం వారు ప్రభుత్వాన్ని కోరారు.

తంతి తపాలా పనివారు తమ విధులను నిర్వహించడం ఇబ్బందిగా తయారయిందన్నారు.

కేంద్ర ప్రభుత్వం వారు పరిస్థితిని అదుపులో పెట్టలేక పోవడం విచారకరమన్నారు. వివిధ ప్రాంతాలలో అనేక మంది తంతితపాలా పనివారు సి. ఆర్. పి. వారి లాటీచార్జీకి గురయారు. పెక్కు చోట్ల తపాలా కార్యాలయాల ఫర్నిచరు,రికార్డులు తగుల బెట్టడం జరిగింది.

విజయవాడలోని హెడ్ రికార్డు కార్యాలయం పూర్తి రికార్డులతో తగులబెట్టారు. విజయవాడ గాంధీనగర్ సబ్ పోస్టుమాస్టరుక్కు దెబ్బలు తగిలాయి. రాజమండ్రి ఇన్లీసు పేట, ఏలూరు బొబ్బిలిలో ఇలాంటిసంఘటనలు జరిగాయి.

ప్రస్తుతం ఆందోళన తీవ్ర స్థాయికి చేరిందన్నారు. ఆందోళనకారులు వివిధ ప్రాంతాలలో తపాలా కార్యాలయాలలో ప్రవేశించి ఫర్నిచరు రికార్డులు తగుల బెడుతున్నవార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు. సిబ్బందికితగిన రక్షణ లేదన్నారు. కార్యవర్గం వారు నిర్ణయంతీసుకునేలోగా ఆయాప్రాంతాలలో ఆంధ్ర సర్కిల్‌ని వారు ప్రజలు కోరిన మేరకేసర్వీసు చేయవలసిందిగా పేర్కొన్నారు.

ఎలాంటి లాంచనాలపాటించకుండా తగులబెట్టిన ధ్వంసం చేసిన కార్యాలయాలను వెంటనే అద్దె భవనాలకు తరలించాలని కేంద్ర మంత్రి శ్రీ బహుగుణకు, పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ ఎస్. జి. కె. రెడ్డికి తంతితపాలా ఉద్యోగుల నాయకుడు శ్రీ డి. రాములు విజ్ఞప్తి చేశారు.

వీరాల, ఫిబ్రవరి 16: స్థానిక లైన్సు క్లబ్ వారు ఇటీవల ఇచ్చట తెరవబడిన ఉచిత వైద్యశాలకు రు. 410 లు వీరాల పోలీసు కాల్పులలో గాయపడిన గిరిజానందబాబుకు రు. 100 లు విజయవాడ కాల్పులలో దెబ్బలుతిన్న జి. దామోదర గుప్తకు రు. 100 లు విరాళము అందచేశారు.

నానాదాసు, వెంకట్రావయ్యలకు విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 16: ఆంధ్రప్రజల ఆత్మాభిమానానికి, మనుగడకు, భవిష్యత్తుకోసం సాగుతున్న ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని మూడు మాసములపుండి హైదరాబాద్‌లో తల దాచుకుంటున్న కొందరు శాసనసభ్యులు వక్రంగా చిత్రించడం తగని పనిగా కృష్ణా జిల్లా హరిజన, గిరిజన, క్రైస్తవ దళిత జాతుల కార్యాచరణ సంఘం అధ్యక్షులు శ్రీ కోనేరు రంగారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

70 శాతం ప్రజలు విభజనను వ్యతిరేకిస్తున్నారని శాసనసభ్యులు శ్రీ మంగళగిరి నానాదాసు, శ్రీ వెంకట్రామయ్యలు సోషలిస్టు ఫోరం పేరిట చేసిన ప్రకటనను ఆయన విమర్శించారు.

గ్రామసీమలలో ఉద్యమం ఎలా ఉన్నదీ పై వారికి తెలియదన్నారు. అనవసరమైన ప్రకటనలు చేసి ఆంధ్రులను రెచ్చగొట్టవద్దని, విధానాన్ని మార్చుకోవాలని ఆయన కోరారు.

శ్రీ నానాదాసు వ్యవహరించే తీరును శ్రీ రంగారావు విమర్శించారు. 95 శాతం సమైక్యతను కోరుతుంటే హైదరాబాద్‌లో ఉండకుండా శ్రీ నానాదాసు ఆంధ్ర ప్రాంతంలో పర్యటించే పేద ప్రజలకు ఈ ఉద్యమం వల్ల ప్రయోజనం లేదని చెప్పవచ్చునుగదా అని అన్నారు. దేశంలో ఎన్ని రాష్ట్రాలు ఏర్పాటయినా అని అన్ని ప్రధానికి లోబడి పాలన సాగిస్తూ ఉంటాయన్నారు.

ఇప్పటికైనా మనసు మార్చుకుని ఆంధ్రోద్యమంతో చేతులు కలుపవలసిందిగా వారికి శ్రీ రంగారావు విజ్ఞప్తి చేశారు.

తాడేపల్లిగూడెం హైస్కూలు సిబ్బంది జీతాలు: వైద్య దంపతుల విరాళం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 16: తాడేపల్లిగూడెం పరిషత్ హైస్కూలు సిబ్బందికి 1972 డిసెంబరు నెలకు జిల్లా పరిషత్‌వారిచే చెల్లింపవలసిన జీతం మొత్తం 15796 రూపాయలను డాక్టరు కె. ఎస్. వి. రామారావు, డా. శ్రీమతి ఇందిరాదేవి దంపతులు ఋణంగా యిచ్చారు. వీరి ఆదర్శానికి హైస్కూలు సిబ్బంది కృతజ్ఞతతెలియజేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీ చర్లసత్యనారాయణ పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

తాడేపల్లిగూడెం, వైద్య సంఘం జనవరి 17 నుండి మూతశిశు సంరక్షణ కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరానికి ప్రతి రోజు సుమారు 900 మంది రోగులు వస్తున్నారు.

ఈ శిబిరానికి యీ క్రింది వ్యక్తులు, సంస్థలు ఆయా మొత్తాలు విరాళాలుగాఇచ్చారు 1 లైన్స్‌క్లబ్—రు 500, 2 మెడికల్ షాప్స్ సంఘం రు 2300, 3 శ్రీ ఒ. పి. గాయెంకా—500, 4 శ్రీ ముద్దం సత్యనారాయణ—500, 5 పట్టణ కార్యాచరణ సమితి—500, 6 రైన్ బిల్లర్స్ సంఘం 1700, 7 శ్రీ రాధాకృష్ణరావు—200, 8 శ్రీ కొప్పూరి గాంధి—200, 9 శ్రీ మాటూరి సత్యనారాయణ—116, 10 శ్రీ యెలిసెట్టి నారాయణమూర్తి—116, 11 శ్రీ సత్యనారాయణగోయెల్—116, 12 శ్రీ మానేపల్లి గంగయ్య—116, 13 వల్లమల్లి వెంకటరెడ్డి—116, 14 బ్యాంకుల ఉద్యోగులు—240, 15 బ్యాంకర్స్ క్లబ్—116.

గోయెంకాచే ప్రతిరోజూ రు. 50 విరాళం

శ్రీ బాలకృష్ణ గొయెంకా యీ వైద్య శిబిరం నడిచినంత కాలం ప్రతిరోజు శిబిరానికి 50 రూపాయలు చొప్పున విరాళం యివ్వటానికి వాగ్దానం చేశారు.

విజయవాడకు చెందిన రాయల్ కెమిస్టు సంస్థవారు 1000 రూపాయలు విలువ గల మందులు యీ శిబిరానికి పంపించారు.

తాలూకాలోని తాళ్ల ముదునూరుపాడు, చినసింగ్రడకొలను, పిప్పరు, గణపవరంలలో ఈ నెల 10వ తేదీన సామూహిక నిరాహారదీక్షలు జరిపారు. తాళ్లముదునూరుపాడులో కార్యాచరణసంఘం విభాగం ఏర్పడింది.

సెలవురోజు మార్పు

షాపులు, సంస్థల చట్టం ప్రకారంవాణిజ్య సంస్థలకు ప్రభుత్వం నిర్ణయించిన మంగళవారం సెలవును కేంద్ర కార్యాచరణసమితివిభాగం సోమవారానికి మార్పు చేసింది.

పశ్చిమ గోదావరిలో పంటలకు తీవ్రనష్టం

ఆంధ్ర ప్రాంతంలో అన్నపూర్ణగా ప్రసిద్ధి గాంచిన పశ్చిమ గోదావరి జిల్లాలో విద్యుత్ కొరత, నీటినరఫరా కొరత వలన పంటలకు తీవ్రమైన నష్టం సంభవించగలదని జిల్లా కలెక్టరు శ్రీ గోవిందరాజన్, శాసన సభ్యుడు శ్రీ సి. ఎస్. వి. మూర్తిరాజు ప్రభృతులు ఆందోళన చెందుతున్నారు.

చర్చిలో నిరాహారదీక్షలు ప్రార్థనలు

ఈ నెల 10వ తేదీన స్థానిక చర్చి అప్ అప్ లార్డ్‌యిన యిండిగా విభాగం వారు ప్రత్యేక ఆంధ్ర కోసరం నిరాహారదీక్షలు, ప్రార్థనలు జరిపారు.

ప్రభుత్వోద్యోగుల సమ్మె ప్రారంభమైన తరువాతంతోలిసారిగా యీ నెల 12వ తేదీన యిచ్చుట లయన్స్ క్లబ్‌వారి ఆధ్వర్యంలో శ్రీ బి.హెచ్.వి. సుబ్బరాజుగారి ఆవరణలో పశు వైద్యశాలను ఏర్పాటు చేశారు. (స్వ. వి)

—:o:—

స్యారీ కంపెనీవారి ఆధ్వర్యాన పెద్ద ఊరేగింపు

విజయవాడ, ఫిబ్రవరి 16: స్యారీ కంపెనీ వారి ఆధ్వర్యాన 10వ తేదీన ఏలూరు రోడ్డు, గాంధినగరం, కాళేశ్వరరావు మార్కెట్టు, సామరంగం చౌకల మీదుగా పెద్ద వూరేగింపు జరిగింది.

మచునంగా జరిగిన ఈ వూరేగింపులో దిగువ సంస్థల సిబ్బంది పాల్గొన్నారు. స్యారీ కంపెనీ, గ్యాక్సో లేబరేటరీ, కాంప్టన్ ఇంజనీరింగ్ కంపెనీ, జెస్టు అండ్‌కో, సుహృద్ గైగీ, డన్‌లప్ కంపెనీ, బ్రూక్‌బాండ్ కంపెనీ, ఇ. ఐ. డి. స్యారీ కంపెనీ, ఈస్టు ఇండియా ఫార్మాస్యూటికల్‌వర్క్స్, స్మిత్ స్టాన్‌స్ట్రీట్ కంపెనీ, బూట్సు ఫ్యూర్‌డ్రగ్ కంపెనీ, ఇండియా టైర్ అండ్ రబ్బర్ కంపెనీ, మద్రాసు రబ్బర్ ఫ్యాక్టరీ, థామస్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ, రాలిస్ ఇండియా ఫార్మా డివిజన్, పెర్ట్రిలైజర్సు అండ్ పెస్టిసైడ్సు, షేవాలెన్ కంపెనీ, జి.ఆర్. విజన్సిస్.

— — — o — — —

రాష్ట్రంలో జనసంఘ్ నాయకుల పర్యటన

ఈనెల చివరి వారంలో

హైదరాబాద్, ఫిబ్రవరి 16: ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత పరిస్థితిని పరిశీలించడానికి ముగ్గురు జనసంఘం నాయకులు ఈనెల చివరివారంలో పర్యటిస్తారు.

వీరు శ్రీషెజావల్కర్(ఎమ్. పి.), శ్రీభాయ్ మహావీర్(ఎమ్. పి.), శ్రీ యజ్ఞదత్తశర్మ(జనసంఘం కార్యదర్శి), శ్రీషెజావల్కర్ 25, 26, 27 తేదీలలో విశాఖపట్నం, కాకినాడ ఏలూరులలో పర్యటిస్తారు.

భాయ్ మహావీర్ 24, 25 తేదీలలో కర్నూలు, అనంతపురంలలో పర్యటిస్తారు. శ్రీ యజ్ఞదత్తశర్మ 26, 27, 28 తేదీలలో నల్లగొండ, కరీంనగర్, మహబూబ్ నగర్‌లలో పర్యటిస్తారు. ఈ నాయకులు బహిరంగ సభలలోను, జనసంఘం కార్యకర్తల సభలలోను ప్రసంగిస్తారు.

గుంటూరు సభలో చంద్రమవులి విజ్ఞప్తి

"రైతులు పంట అమ్ముకోడానికి విఘాతం లేకుండా చూడాలి"

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, ఫిబ్రవరి 16: "జైఆంధ్ర సేవ" కేంద్రకార్యాలయమును గుంటూరు అరండల్‌పేట 8 వ లైనులో జిగర్తమూడి చంద్రమవులి ప్రారంభిస్తూ రైతులు వారి వారి పంటలు అమ్ముకొనుటకు ఎటువంటి విఘాతము కలుగకుండునట్లు చూడాలని ఉద్యమకారులకు విజ్ఞప్తి చేశారు. శ్రీ నిళ్ళంకర రావు వెంకటరత్నం సమైక్యముగా సంఘటితముగా క్రమశిక్షణతో వ్యవహరించాలనికోరారు. శ్రీయుతులు ఎస్. ఎన్. చింతలపాటి, వింజమూరి రామవారి ప్రసంగించారు.

వచ్చేవారం తిరిగి ఢిల్లీలో చర్చలు: బి. వి. ని మళ్లీ ఆహ్వానించే సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 : ఆంధ్రలో పరిస్థితిపై ఆంధ్రప్రదేశ్ నాయకులకు, కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి మధ్యమరొక తూరి చర్చలు వచ్చేవారంలో జరగగలవని భావించబడుతున్నది.

మాజీ ఉపముఖ్యమంత్రి, వెల్పాటుఉద్యమ నాయకుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డిని ఈ చర్చల్లో పాల్గొనవలసిందిగా మరొకసారి ఆహ్వానించడం జరుగుతున్నది.

గత వారం రోజులుగా యిక్కడ ఉండి, ప్రధానిని రెండుసార్లు కలుసుకున్న వెల్పాటు ఉద్యమ నాయకులు శ్రీ బసిరెడ్డి, శ్రీమూర్తి రాజు నిన్న సాయంత్రం ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్‌యాదవ్‌ను మళ్లీ కలుసుకున్నారు.

ఢిల్లీలో తాము జరిపిన చర్చల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారని, అని కొనసాగాలని భావించారని శ్రీ యాదవ్ తెలిపారు. ఈలోగా రాష్ట్రంలో మామూలు పరిస్థితి పునరుద్ధరణకు కృషిజరగాలన్న శ్రీ యాదవ్ అభిప్రాయంతోను, యితర కేంద్రనాయకుల అభిప్రాయంతోను వారు ఏకీభవించారు.

ఢిల్లీలో తాము జరిపిన చర్చల గురించి విలేకరులతో మాట్లాడడానికి శ్రీ బసిరెడ్డి ఆయుష్మత్తు చూపారు. రాష్ట్రానికి తిరిగి వెళ్లిన తర్వాత తాము, తమ సహచరులు ఢిల్లీ చర్చలను గురించి శ్రీ సుబ్బారెడ్డికి నివేదిస్తామని ఆయన చెప్పారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, ఆయన సహచరులు శ్రీ నరసారెడ్డి, శ్రీ అంజయ్య కూడా శ్రీ యాదవ్‌ను కలుసుకుని రాష్ట్రంలో పరిస్థితిని ఆయనకు ఎరుక పర్చారు.

రూపాయి—పౌను మారకం విలువలో మార్పు లేదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 : బ్రిటిష్ పౌండు, డాలరు రూపాయి మధ్య మారకానికి సంబంధించిన సంబంధంలో మార్పు ఏమీ ఉండదని ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

పౌండుకు రూపాయలలో మారకం విలువ 18.9677 రూపాయలని 1971 డిసెంబర్‌లో ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుత పరిస్థితి కారణంగా ఈ విలువను మార్చవలసిన అవసరం ఉన్నదని ప్రభుత్వం భావించడంలేదు.

లండన్‌లో నిన్న ఉదయం బంగారం ధర అవున్సుకు మరొక 80 సెంట్లు పెరిగింది. దీనితో బంగారం ధర 72—80 డాలర్లకు పెరిగింది. ఈ ధర మునుపెన్నడూ లేనిది.

— — ○: — —

సమిష్టి కేంద్ర కార్యాచరణ సంఘం రహస్య సమావేశం

గుంటూరు, ఫిబ్రవరి 16 : ఆంధ్ర సమిష్టి కేంద్ర కార్యాచరణ సంఘం నిన్న రాత్రి కారంచేడులో రహస్య సమావేశం జరుపుతోంది.

మూడుముక్కల ఆటగాళ్ళకోసం గాలింపు

కాఫీహోటళ్ళలోకూడా సి. ఆర్. పి. ప్రవేశం

విజయవాడ, ఫిబ్రవరి 16: కేంద్ర రిజర్వు పోలీసులు నిన్న సాయంకాలం గాంధీనగర్ సెంటర్‌లో ఆకస్మికంగా ప్రత్యక్షమై అక్కడ సాయంకాలం దినపత్రికలకోసం కూరగాయల కోసం ఇతర వస్తువులకోసం నిల్చునివున్న పౌరులను లాఠీలతో తరిమారు. దానితో జనం భయపడి ప్రక్కనే వున్న కాఫీ హోటళ్ళలోకి రావడంతో సి. ఆర్. పి. వారు కూడా లాఠీలతో అటూ యిటూకొట్టుకుంటూ హోటళ్ళలో ప్రవేశించారు. అక్కడ వున్న బల్లలపైన, రేకులపైన లాఠీలతో దబదబా మోగించి వారు రావడముతో లోపల టిఫిన్, కాఫీ తీసుకుంటున్న వారు అవాక్కయి పోయారు. చాలా మంది టిఫిన్ కాఫీలను వదిలివేసి వంటశాలలోనికి పారిపోయారు. కేంద్ర పోలీసులు వంటశాలలోకి పోబోతుండగా స్థానిక పోలీసు అధికారి వచ్చి వారిని ఆపడం కన్పించింది. సి. ఆర్. పి. హోటల్‌లో ప్రవేశించిన జనంలో ఒకరిద్దరిని తీసుకుని పోవడంకూడా కన్పించింది. సి. ఆర్. పి. వాళ్ళు లారీనుంచి దిగి దిగడంతోటే ఫుట్‌పాత్‌లపై నిల్చునివున్నవారిని లాఠీలతో కొట్టారని ఆ తరువాత తరుముకొని వెళ్లారని ఒక ప్రత్యక్ష సాక్షి చెప్పారు. మూడు ముక్కల ఆట ఆడేవారిని పట్టుకోవడం కోసం సి. ఆర్. పి. వి వినియోగించినట్లు ఈ సందర్భంలో ఈ దాడి జరిగినట్లు చెప్పబడుతోంది.



విజయవాడలో రైల్వేసిబ్బంది రైలుకాలీలో ఉద్యోగాలకు పోకుండా పికెటింగ్ చేస్తున్న వందలాది మహిళలు, బాలురు, పురుషులు. వారిని అరెస్టుచేసి తీసుకువెళ్తున్న దృశ్యం.

రైలు మార్గం తిరిగి పునరుద్ధరణ

శ్రీ టి. వి. శ్రీనివాసన్ ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 16: నేటి ఉదయం సంభవించిన విధ్వంసకాండలు సత్యనారాయణపురం, విజయవాడల మధ్య తొలగించిన రైలు పట్టాలను రైల్వే సిబ్బంది తిరిగి పరమ్మతులు చేసి మధ్యాహ్నానికల్లా పునరుద్ధరించారు.

నేటి ఉదయం రైల్వే లోకోషెడ్‌లోను, రైల్వే కార్యాలయాలలోను పోలీసు అయిన వారిసంఖ్య చెప్పుకోదగిన స్థాయికు పెరిగిందని డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ టి. వి. శ్రీనివాసన్ పేర్కొన్నారు.

రైల్వే ఉద్యోగులకు తమ కార్యకలాపాలను యథాపూర్వం నిమిత్తం రక్షణ చర్యలు తీసుకోవలసిందిగా శ్రీ టి. వి. శ్రీనివాసన్ స్వయంగా సిబ్బంది గృహాలకు వెళ్లి వారికి నిస్సైర్యం చెప్పివచ్చారు.

నేడు కూడా విజయవాడ నుంచి మూడు రైళ్లు కదలిక మధ్యాహ్నపు సంతృప్తికరంగా సాగింది. గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రేపు ఉదయం విజయవాడ నుంచి సికింద్రాబాద్‌కు బయలుదేరుతుంది. నేటి మధ్యాహ్నం అక్కడి నుంచి బయలుదేరిన గోల్కొండ, ఖమ్మం దగ్గర ఆగిపోక నేరుగా విజయవాడ వస్తుంది. భాజీపేట విజయవాడ ప్యాసింజరులు కూడా నడుస్తున్నాయి అని శ్రీ శ్రీనివాసన్ పేర్కొన్నారు.

గత రాత్రి ఆందోళనకారులు సత్తెనపల్లిలో రెండు ఎంట్రెన్స్ సంపులు ధ్వంసం చేశారు.

ఇది యిలా ఉండగా ఆందోళనకారులు ఎత్తుకు పోయిన రైల్వే డిప్యూటీ కంట్రోలర్ శ్రీ వసుపులేటి నాగేశ్వరరావును వదిలివేశారు.

———○:○———

కొత్తపేటలో 300 మందిచే సామూహిక నిరాహారదీక్ష

విజయవాడ, ఫిబ్రవరి 16 : ప్రత్యేకాంధ్ర కోసం విజయవాడ, కొత్తపేటలో నేడు వీరకాని సర్దార్ చిట్టి యువజనసేన ఆధ్వర్యాన సామూహిక నిరాహార దీక్ష సత్యాగ్రహాలు జరిగాయి. వీరకాని సర్దార్ చిట్టి యువజనసేన అధ్యక్షుడు శ్రీ గుజ్జారి ప్రసాదరావు తెలిపిన దాన్ని బట్టి పలువురు స్త్రీలు సహా 300 మంది ఉపవాస దీక్షలో పాల్గొన్నారు.

వీరకాని సర్దార్ చిట్టిగార్లపేర వీరవిడ్డ సేన నేడు ఉద్యమ దీక్షాదినంగా ప్రకటించి కొన్నివందలమంది స్త్రీలు, పురుషులు ఉపవాసములు ప్రారంభించారు. శ్రీ చిట్టి చాకలో నేటి ఉదయం పతాకావిష్కరణ అనంతరం స్త్రీలు చిట్టిసదస్సుణ శ్రీమతి పురుషోత్తమ పిల్ల భవాని, ఉపవాస దీక్షలు ప్రారంభించారు. శ్రీ మరుపిల్ల కనకాంబరం పతాకావిష్కరణ చేశారు. శ్రీమతి పాతిన లక్ష్మీకాంతమ్మ తొట్టి కృష్ణ మొదలైన కార్యకర్తలఆధ్వర్యాన దీక్షలు జరుగుతున్నాయి. రాత్రి బహిరంగ సభలో షేక్ పండూ సాహెబ్ అధ్యక్షతన బహిరంగసభ ఏర్పాటైంది. శ్రీయుతులు పిల్లమనేని, వసంత నాగేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించగలరు. మై ఆంధ్ర శిబిరాల క్రింద ఆంధ్రగానం, ప్రత్యేక రాష్ట్ర నినాదాలు జరుగుతున్నాయి.

కాళహస్తిలో జీపుకు నిప్పు

ప్రత్యేక నిరీక్షకి

హైదరాబాద్ ఫిబ్రవరి 16: చిత్తూరు జిల్లాలోని కాళహస్తిలో తాలూకా కార్యాలయంలో వున్న ఒక జీపుకు ఆందోళనకారులు నిన్న నిప్పుపెట్టినట్లు నేడిక్కడకు వార్తలు అందాయి.

ఒక బి.డి.ఓ.కు చెందిన ఈ జీపు తాలూకా కార్యాలయంలో వున్నదని ఆందోళనకారులు గోడ ఎక్కి ఆవరణలో ప్రవేశించి జీపుపై కిరసనాయిలు పోసి నిప్పు అంటించారని మంటలు చూసిన పోలీసులు వచ్చి మంటలను ఆర్పివేశారని కూడా తెలిసింది.

గన్నవరం, పెద అవుటపల్లి స్టేషన్‌ల మధ్య కొంతమంది ఆందోళనకారులు నిన్న రైలు మార్గంపై పిష్ ప్లేట్లును, బోల్టులను తొలగించారు. చీరకలూరిపేట దగ్గర రైలు పార్శ్వాన్ని పాడు చేయబోయిన కొంత మంది ఆందోళనకారులను పోలీసులు తరిమి వేశారు.

తూ. గో. జిల్లాలో మోటారు వాహనాల రాకపోకలప్రారంభం

కాకినాడ, ఫిబ్రవరి 16: మోటారువాహన చెల్లింపుకు హైకోర్టువారు ఫిబ్రవరి 28 వరకు గడువు పొడిగింపు మంజూరు చేసిన దృష్ట్యా నేటి మధ్యాహ్నం నుంచి నగరంలోను, జిల్లాలోను బస్‌లు లారీలు, సిటీబస్‌లు యథావిధిగా నడపటం ప్రారంభమైనది.

సంయుక్త కార్యాచరణ సమితి సమావేశం

నగరంలోని న్యాయవాదులు వ్యాపారస్తులు బ్యాంకర్లు, విద్యార్థులు కాకాని బ్రిగేడ్, ఆంధ్రసేన, బర్మ్‌షెల్ కార్మికులు వివిధ సంఘాలకు సంబంధించిన ప్రతినిధులు స్పష్టమైనంచి శ్రీ మాంతాత చిట్టన్న ఆధ్యక్షతన సమావేశమై కాకినాడ పట్టణ సంయుక్త కార్యాచరణ సమితి పాత బ్యాచ్ కార్యాచరణ సమితి 7—2—73 తేదీన సమావేశములో తీసు కొన్న నిర్ణయాల దృష్ట్యా శ్రీయుతులు కె. రామకృష్ణ, కన్వీనర్‌గాను, పి. సీతారామయ్య సంయుక్త కన్వీనర్‌గాను మరియు ఆ రోజు ఏర్పాటు చేసు కొన్న కార్యవర్గమును కొనసాగించుటకు నిర్ణయం తీసుకున్నారు.

ప్రజానీకం తమ పూర్తి సహకారాన్ని అందజేస్తూ కాకినాడ సంయుక్త కార్యాచరణ సమితి కార్యకలాపాలకు తమ చేయూత నివ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఈ సంస్థలో ఇతర కార్యాచరణ సమితులు కలసి పని చేయుటకు సంస్థ వారికి ఎట్టి అభ్యంతరము లేనట్టుగా నిర్ణయం తీసుకొన్నారు.

గెజిటెడ్ ఆఫీసర్ల సంఘ అధ్యక్షుని ప్రకటన

రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. ఆర్. కృష్ణరావు ఒక ప్రకటన చేస్తూ తెలంగాణా ప్రాంతంలోఉన్న ఆంధ్ర గెజిటెడ్ ఆఫీసర్లు తెలంగాణా గెజిటెడ్ ఆఫీసర్‌లతో నేటి నుంచి సమ్మెలోకి వెళ్లవలసినదిగా కోరారు.

ఈ విధంగా చేయుటలో తమయొక్క మద్దతును ప్రకటిస్తూ ఉభయ వర్గాల సంబంధం పెరిగి ఉమ్మడినమస్య అయిన ప్రత్యేక రాష్ట్రాలను పొందగలమని తమ ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

జనవరి 6వ తేదీ నుంచి ఆంధ్రప్రాంతం గెజిటెడ్ అధికార్లు సమ్మె చేస్తున్న సంగతి వారు జ్ఞప్తికి తెచ్చారు.

డిటెన్యూల విడుదల

అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టులు కాబడిన క్రియాశీలురు శ్రీ. కె. కృష్ణమూర్తి మున్సిపల్ ఉద్యోగుల సంఘ కన్వీనర్ రాజోలు పట్టణ విద్యార్థి కార్యాచరణ సంఘం అధ్యక్షులు పట్టణ విద్యార్థి కార్యాచరణ సంఘం అధ్యక్షులు పలువురు బాబులను నేడు విశాఖ జైలునుంచి విడుదల చేశారు.

కళాకారుల రిలే నిరాహారదీక్ష

మొదటిసారిగా కాకినాడలోని సంగీత కళాకారులు "గానకళ" సంపాదకులు శ్రీయుతులు గంట శ్రీరామమూర్తి ఆధ్వర్యాన పొట్టిశ్రీరాములు రిలే శిబిరములో 24 గంటలునిరాహార దీక్ష ప్రారంభించారు. శ్రీ కంభంపాటిలక్ష్మీ నారాయణశాస్త్రి, శ్రీ ఇ. అప్పలాచార్యులు దువ్వూరి సుబ్బారావు భాగవతార్, యానమంజాల నరసింహమూర్తి, పోరుగంటి సుబ్రహ్మణ్య శర్మ శ్రీమతులు దువ్వూరి సత్యవతి భాగవతారిణి, పల్లూరి శ్రీదేవి, వారణాసిజయలక్ష్మి మరియు కుమారి పల్లూరి పద్మరాజారాణి, కుమారి టి. సత్యవతి ప్రభృతులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ విభజన కోరుతూ రాష్ట్రపతికి మద్రాసు తెలుగు ప్రజల విజ్ఞాపన పత్రం

మద్రాసు, ఫిబ్రవరి 16 : చలనచిత్ర నటుడు శ్రీ కె. జగ్గయ్య నాయకత్వాన మద్రాసు తెలుగుప్రజలప్రతినిధివర్గం నేడిక్కడ రాజభవన్‌లో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకుని ఆంధ్రప్రదేశ్‌ను విభజించాలని కోరుతూ ఒక వినతిపత్రం సమర్పించారు.

ఈ ప్రతినిధి వర్గంలో చలనచిత్ర పరిశ్రమ ప్రతినిధులు, నర్తకప్రతినిధులు, విద్యార్థి సంఘాలు పున్నారు.

వెంటనే ప్రశాంత పరిస్థితి పునరుద్ధరించి, దవర్ధ్యాన్నాలకి తలపడే సంఘ విద్రోహ శక్తులను అదుపు చేయవలసిన ఆవశ్యకతను గురించి రాష్ట్రపతి ఈ ప్రతినిధి వర్గానికి నొక్కి చెప్పారు.

అస్తులను విధ్వంసం చేయడం ఎవరికీ మంచిదికాదని, జరిగిన నష్టాన్ని జాతి భరించవలసి ఉంటుందని ప్రజలు గ్రహించాలని రాష్ట్రపతి కోరారు.

తెలంగాణా ఉద్యోగుల సమ్మె

(1 వ పేజీ తరువాయి)

పాలన దాదాపు పూర్తిగా స్తంభించిందని చెప్పవచ్చు.

తెలంగాణా ఉపాధ్యాయుల కార్యాచరణ మండలి పిలుపును అనుసరించి హైదరాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాలలో 95 శాతం ఉపాధ్యాయులు ఇవాళ సమ్మెలో పాల్గొన్నారు.

కార్యాచరణమండలి ఒక పత్రికా ప్రకటన చేస్తూ సమ్మె పలుచోట్ల జయప్రదంగా జరిగినట్లు సమాచారం అందినట్లు తెలియజేశారు. ప్రత్యేక తెలంగాణా సాధనకోసం ఉపాధ్యాయులు ఇవాళనుండి 4 రోజుల సమ్మె చేయాలని కార్యాచరణ సమితిలోగడ పిలుపు ఇచ్చింది.

ఎన్.జి.వోలు

సచివాలయంలోని తెలంగాణా ప్రాంతానికి చెందిన 576 మంది ఎన్. జి. ఒ.లలో 342 మంది పనులకు హాజరయినట్లు అధికారప్రతినిధి తెలియచేశారు. 712 మంది నాల్గవ తరగతి ఉద్యోగులలో 685 మంది హాజరయ్యారు. 124 మంది గెజిటెడ్ అధికారులలో 122 మంది హాజరయ్యారు.

జంటనగరాలలో వి 32 శాఖాధిపతుల కార్యాలయాల్లోగల 1916మంది ఎన్. జి. ఒ. లలో 1289 మందిహాజరయ్యారు. 1267 మంది నాల్గవ తరగతి సిబ్బందిలో 1131 మంది హాజరయ్యారు. 32శాఖాధిపతులు కార్యాలయాల్లో పనిచేసే 148 గెజిటెడ్ అధికారులలో 142 మంది హాజరయ్యారు.

కాంగ్రెసు కన్వీనరు శ్రీ పి. ఆర్. మోహనరావు, ఆర్గనైజరు శ్రీ సరగడ అప్పారావు రెడ్డి సంయుక్తంగా తెలియజేశారు.

సరకుల రవాణాను ఆటంక పరచవద్దు

గుంటూరు వాణిజ్యమండలి అధ్యక్షుని విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 16 : భారత వాణిజ్యమండలి అధ్యక్షులు తల్లం వెంకటబాపారావు ఆంధ్ర వాణిజ్యసేన కన్వీనర్ కోట వెంకటేశ్వర్లు ఒక సంయుక్త ప్రకటనలో యిలా పేర్కొన్నారు.

"ప్రత్యేకరాష్ట్ర ఉద్యమము సాగుతున్న యీ తరుణంలో ఉద్యమములో పాల్గొనుచున్న ప్రభుత్వ వుద్యోగులు, విద్యార్థులు, న్యాయవాదులు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, వ్యాపారస్తులు, రైతులు, కార్మికులు, తరతమ భేదము పాటించక ముందుకు సాగుతున్న యీ తరుణంలో కొందరు సమైక్యవాదులు, ఉద్యమకారుల ఐక్యతను విచ్ఛిన్నము చేయుటకు మరియు ప్రజలకు భయోత్పాతం కలుగజేయుటకు ప్రయత్నం చేయుచున్నారు. యీ తరుణంలో ప్రజలు ఉద్యమకారులు సమైక్యవాదుల కుట్రలకు లోనుగాక ఉద్యమమును శాంతియుత పద్ధతులపై నడిపించవలసిన బాధ్యత ఉంది. రైల్వేరవాణా సదుపాయములు, రోడ్డు రవాణా సౌకర్యములు సరిగా లేనందున కొత్త పంటలు మార్కెటుకు తీసుకవచ్చే రైతులు తమ పంటను మార్కెటునకు తీసుకురాలేకపోవటం జరుగుతున్నది. రాష్ట్రములో అన్ని వస్తువులు ముఖ్యముగా ఆహారధాన్యాలు, నూనెలు, పప్పుధాన్యముల ధరలు కొంత పెరుగుచున్న మాట వాస్తవం.

ఆంధ్ర ప్రాంతములోని 12 జిల్లాలలో ఏ జిల్లాకు అయిన సంపబడు వస్తువులకు రోడ్డు రవాణా సదుపాయము కలుగజేయుచున్న లారీలను ఆపుచేయుటవలన వుత్పత్తి వస్తువులు మార్కెటు చేరుటకు యిబ్బందులు కలుగుచున్నందున వస్తువుల రోడ్డు రవాణా సౌకర్యములు ఏర్పాటుకు అంతరాయం కలిగించకుండా వుండాలి.

ధాన్యం, పొగాకు, అపరాలు వగైరాల కొత్త పంటలు వచ్చు యీ మాసమునందు ముఖ్యముగా వాణిజ్య బ్యాంకులు సక్రమముగా పని చేయనివో, రైతుకు తాము అమ్ము సరుకునకు డబ్బు వచ్చే అవకాశము లేక యిబ్బందులకు గురిఅగుచున్నారు. బ్యాంకులు సక్రమముగా పని చేయునట్లు ముఖ్యముగా కేంద్ర కార్యాచరణ సమితి ప్రకటించిన మూడు రోజులు అంతరాయము కలుగజేయకుండా చేయాలి.

అంధ్ర ప్రాంతమునుండి తెలంగాణా ప్రాంతమునకు బియ్యం, పాలు, మొదలగు వస్తువులు పోనందున ముఖ్యముగా అక్కడి ఆంధ్రులు, యితరులు యిబ్బందులకు గురి అగుచున్నారు. అలాగే తెలంగాణా ప్రాంతము నుండి ముఖ్యముగా హైదరాబాదు నుండి పప్పులు, నూనెలు మొదలగు రకాలు రానందున యిక్కడి మనం గూడా యిబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నదని యీ నాడు ఆంధ్ర తెలంగాణా ప్రాంత ప్రజలెల్లరు వేర్పాటు ఉద్యమమును బలపరుచుచూ ఉద్యమము సాగించుచున్న యీ తరుణంలో ప్రాంతములోని ఉద్యమకారులందరు ముఖ్యముగా సరిహద్దు ప్రాంతములోనివారు యిరు ప్రాంతముల రోడ్డు రవాణా సదుపాయమునకు అంతరాయము కలుగజేయకుండా చూడాలి అని వారు కోరారు.

శ్రీ కామరాజ్‌తో శ్రీనివాసులురెడ్డి చర్చ

మద్రాసు, ఫిబ్రవరి 16 : ఆంధ్రప్రదేశ్ శాసనసభలో సోషలిస్టు డెమొక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి, సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. కామరాజును నిన్న ఇక్కడ కలుసుకుని ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమాన్ని గురించి వివరించారు.

ఈ సమావేశంలో నెల్లూరు జిల్లా పరిషత్తు మాజీ అధ్యక్షుడు శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి కూడా పాల్గొన్నారు.

ప్రత్యేకాంధ్ర ఉద్యమానికి మద్దతు ఇవ్వవలసిందిగా తాము శ్రీ కామరాజును కోరినట్లు శ్రీ శ్రీనివాసులురెడ్డి నిన్న ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, మాజీ రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు ఇవాళ విమానంలో ఢిల్లీనుంచి హైదరాబాద్ వచ్చారు.

ప్రత్యేక రాష్ట్రం కోర్కె తిరుగులేనిది: బి. వి. స్పష్టీకరణ

మద్రాసు, ఫిబ్రవరి 16: ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడాలన్న కోర్కె "తిరుగులేనిది"ని దీనిపై మరొక రకమైన సంప్రతింపులకు అవకాశం లేదని, ఆంధ్రప్రదేశ్ మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

"మూడు కోట్ల ఆంధ్ర ప్రజలు ప్రస్తుతం సాగిస్తున్న ప్రజోద్యమా"నికి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు ఒక్కటే పరిష్కారమని ఆయన స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన పూర్తిగా స్తంభించి పోయిందని, రాష్ట్రంలో ప్రభుత్వం అని చెప్పుకోదగ్గదేదీ పని చేయటం లేదని ఆయన అన్నారు.

ఇవాళో, రేపో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడగలదని తాము ఆశిస్తున్నప్పటికీ, "దీర్ఘ కాలిక పోరాటానికి సిద్ధంగా" వున్నామని, తమ లక్ష్యం సాధించేవరకు ఆంధ్ర ప్రజలు విశ్రమించరని ఆయన చెప్పారు.

ప్రధానిని తాము కలుసుకోవాలన్నా, ఆమె రవుండ్ టేబుల్ సభ జరపాలన్నా తాము పెట్టిన షరతులను అమలు ముందుగా ఆమోదించాలని శ్రీ సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. ఈ షరతులు యిమే: సైన్యం, కేంద్ర రిజర్వు పోలీసు ఉపసంహరణ, పోలీసు కాల్పుల పై న్యాయవిచారణ, డిటెన్యూలు, ఉద్యమంలో పాల్గొన్నందుకు జైళ్ల విధింపబడిన వారి విడుదల, ప్రభుత్వోద్యోగులపై పైకొనబడిన క్రమశిక్షణా చర్యల ఉపసంహరణ.

శ్రీమతి గాంధీ రాష్ట్రాన్ని సందర్శించి ప్రజాభిప్రాయం తెలుసుకోవాలని ఆయన కోరారు.

చర్చలు ప్రారంభించే ముందు రాష్ట్రంలో మామూలు పరిస్థితి పునరుద్ధరించబడాలనడంలో ప్రధాని ఉద్దేశం ప్రభుత్వోద్యోగులందరూ తిరిగి పనుల్లోకివెళ్లాలని, విద్యార్థులందరూ తరగతులకు వెళ్లాలని అయినట్లయితే "దానికి మేము సిద్ధంగా లేము" అని శ్రీ సుబ్బారెడ్డి ఉద్ఘాటించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్‌శర్మ తమలో చేరుగా ఏమీ చెప్పలేదని ఆయన అన్నారు.

ధ్వంసమైన టెలిఫోన్ సదుపాయాల పునరుద్ధరణ

బహుగుణ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 : రెయ్యి కైన్ల శక్తిగల ఒక టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి ఆంధ్ర ఆందోళన సందర్భంగా ధ్వంసం చేయబడింది. దీనివల్ల సుమారు 25 లక్షల రూపాయల మేరకు నష్టం వాటిల్లింది.

కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ తన శాఖ పార్లమెంటరీ సంప్రతింపుల సంఘం సమావేశంలో ఈ విషయం వెల్లడిస్తూ ప్రజలకు తంతితపాలా సర్వీసులు విచ్ఛిన్నం కాకుండా వుండేందుకు గాను కమ్యూనికేషన్ సదుపాయాలకు జరిగిన నష్టాన్ని మరమ్మతు చేయడానికి కృషి జరుగుతున్నదని, అయితే ధ్వంసం చేయబడిన తపాలా భవనాల పునర్నిర్మాణం సాధ్యం కాదని ఆయన చెప్పారు.

———○:○———

పాటశాలలలోని నాన్‌టీచింగ్ సిబ్బంది 16 నుంచి సమ్మె

గుంటూరు, ఫిబ్రవరి 16: ఆంధ్ర టీచర్సు యాక్షన్ కమిటీ యిచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని పాటశాలల నాన్‌టీచింగ్‌స్టాఫ్, బంట్రోతులు, సెంటింబెంట్ పని వారలు ఈ నెల 16 వ తేదినుండి 23 వ తేదీవరకు సమ్మె చేయవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ నాన్‌టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కె. ఉమామహేశ్వరరావు ప్రకటిస్తున్నారు.

19న తెనాలిలో బ్రహ్మాండమైన మహిళా ప్రదర్శన

తెనాలి, ఫిబ్రవరి 16 : ఈ పట్టణ మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి చలసాని రూన్సీ ఈనెల 19న తెనాలిలో బ్రహ్మాండమైన మహిళాప్రదర్శన జరుగుతుందని ప్రకటించారు.

ఈ ప్రదర్శన తెనాలి మహిళామండలి ఆంధ్ర ప్రజాపరిషత్ మహిళా విభాగం సంయుక్త ఆధ్వర్యాన జరుగుతుందనీ, రైల్వే హోల్ట్ బ్రిడ్జి దగ్గరనుంచి మొదలై మున్సిపల్ ఆఫీసువరకూసాగి ఆ తరువాత అక్కడ పెద్ద బహిరంగసభ జరుగుతుందని ఈ ప్రకటనలో తెలిపారు. ఈ ఊరేగింపును డా. ప్రభావతి రెడ్డి, సీనియరుడు కృష్ణ మొదలైనవారిచే ఫిల్మ్ తీయబడుతుంది. పట్టణంలో మహిళలు తమ వాహనాలతో బ్యానర్లతో విరిగిన ఈ ఊరేగింపులో పాల్గొనాలని శ్రీమతి రూన్సీ విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రాలలో పరిస్థితిపై వచ్చేవారం కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: రాష్ట్రాలలో రాజకీయ పరిస్థితిని గురించి చర్చించడానికి కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు వచ్చే వారంనుంచి పలు సమావేశాలు జరపనున్నది. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులను, పి. సి. సి. అధ్యక్షులను ఈ సమావేశాలకు ఆహ్వానిస్తారు.

తొలి సమావేశంలో పశ్చిమ బెంగాల్ అస్సాం, బీహార్, హిమాచల్‌ప్రదేశ్, కేరళ గురించి చర్చిస్తారు.

గుంటూరు డిగ్రీస్టల హర్తాల్

గుంటూరు, ఫిబ్రవరి 16 పట్టణంలో డిగ్రీస్టల్లు, కెమిస్టులు ఇవాళ బంద్ పూర్తి గింపుచేశారు. ఈసందర్భంలోనాజ సెంటర్‌వద్ద గుంటూరు కెమిస్ట్ డిగ్రీస్ట్ అధ్యక్షుడు డి. ఆం. సి. విజయకుమ, కార్యదర్శి పి. ఎ. రాజును అరెస్టు చేశారని, సంయుక్త కార్యదర్శి పి. సుబ్బారావు తెలిపారు. ఆంధ్రసేన కార్యకర్తలను అరెస్టు చేశారని కూడా ప్రకటిస్తున్నారు.

నిజలింగప్ప రాక సందర్భంగా ఊరేగింపు సభ

విజయవాడ విద్యార్థి కార్యాచరణ సమితి ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 16: శ్రీ నిజలింగప్ప విజయవాడ రాక సందర్భంగా ఈ నెల 25 వ తేదీ మా అధ్యర్థాన మధ్యాహ్నం 2—30 గంటలకు ఊరేగింపు, సాయంత్రం 6—00 గంటలకు పి.డబ్ల్యుడి. గ్రౌండు మైదానంలో గొప్ప బహిరంగ సభ ఏర్పాటు చేయబడుచున్నవి. ఆంధ్ర ప్రజలు, ప్రత్యేకంగా మహిళలు, యువజనులు, విద్యార్థులు, లక్షలాదిగా పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ వూరేగింపు, బహిరంగ సభలను సినిమా చిత్రికరణకు ఏర్పాట్లు చేయబడినవి.

విజయవాడకు ఈ 25న నిజలింగప్ప రాక

విజయవాడ, ఫిబ్రవరి 16: ప్రత్యేక ఆంధ్రరాష్ట్రోద్యమములో పాల్గొనుటకుగాను అఖిల భారత జాతీయ కాంగ్రెసు (సంస్థా) మాజీ అధ్యక్షులు, మైసూరురాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప 25వ తేదీన విజయవాడ వస్తున్నారని పట్టణ సంస్థా కాంగ్రెసు కన్వీనరు శ్రీ పి. ఆర్. మోహనరావు, ఆర్గనైజరు శ్రీ సరగడ అప్పారావు రెడ్డి సంయుక్తంగా తెలియజేశారు.

ఆదివారంనాడు విజయవాడ రైల్వేస్టేషన్‌వద్ద అమరసేన, ఆంధ్ర నాయుసేన, స్వతంత్రసేన, కృష్ణ లంక మహిళా సభ్యులు పికెటింగ్ చేస్తున్న దృశ్యం.

తుంగభద్ర దిగువ కాల్వకు మరో 90 క్యూసెక్‌ల నీరు

—శ్రీ వి. కె. రావు ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : తుంగభద్ర దిగువకాల్వకు మరో 90 క్యూసెక్కుల నీరు ఈరోజునుండి విడుదల అవుతుందని గవర్నర్ సహాదారు శ్రీ వి. కె. రావు ఇవ్వాళ సాయంత్రం ఇక్కడ పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

ప్రస్తుతం తుంగభద్

గంటల పంచాంగం

శ్రీ పరీధావి నం. మాఘ శుద్ధ పూర్ణిమ

1973 ఫిబ్రవరి 17 శనివారం

శుద్ధ పూర్ణిమ సా. 3-37, ఆశ్లేష ఉ. 6-44, మఘ తె. 5-56, వర్జ్యం సా. 6-20 ల 7-53 కు.

1973 ఫిబ్రవరి 18 ఆదివారం

మాఘ బహుళ పాడ్యమి సా.2-19, పూర్వఫల్గుణి తె.5-37, వర్జ్యం సా, 1-49 ల 3-24 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఋణలేఖని యొవరించిన
నరవరు యప్రియము తా మనంబునన్ కనుం దా
పొరులకు నవి సేయకునికి
కరాయణము పరమ ధర్మపథములెల్లన్
(మహాభారతము.)

శ్రీ పరీధావి సం. మాఘ శుద్ధ పూర్ణిమ
శ ని వా ర ం

ప్రజల ప్రతినిధులు

భారతదేశం స్వతంత్రం కాకమునుపు హిందువులతో పోల్చిచూస్తే తక్కువ సంఖ్యలో ఉన్న మహమ్మదీయులు తమకి వేరే దేశంలోకాని న్యాయం చేకూరదని పాకిస్తాన్‌ని ఏర్పరచుకున్నారు. పాకిస్తాన్‌లో నగమందికన్నా ఎక్కువ మంది నివసించే తూర్పు బెంగాల్ 1971 లో పాకిస్తాన్ నుంచి విడిపోయింది. పాకిస్తాన్‌లో వారికి న్యాయం జరుగలేదని తూర్పుబెంగాల్ వారు బంగ్లాదేశ్‌ని ఏర్పరుచుకున్నారు. ఇందులో వారికి భారతదేశం మద్దత్తు, సహాయం పూర్తిగా లభించాయి.

మతానికి ప్రాధాన్యం ఇవ్వని భారత దేశంలో రాజ్యాంగం ప్రకారం మహమ్మదీయులతో బాటు ఇతర అల్పసంఖ్యాక వర్గాలవారికి కూడా అన్నిరకాల సంరక్షణలూ లభిస్తున్నాయి. కొందరు వీటికి వ్యతిరేకంగా అభిప్రాయాలు ప్రకటించి వస్తుటికి దేశంలో అత్యధిక సంఖ్యాకులు ఈ అల్పసంఖ్యాకులయిన వారికీ, బలహీనవర్గాలుగా వర్ణింపబడుతున్నవారికీ ప్రత్యేక సంరక్షణలు ఉండాలనే విధానాలనే బలపరుస్తున్నారు.

ఇటీవలే శ్రీయుతులు బి. ఎస్. మూర్తి, కోట పున్నయ్య, సి. హెచ్. దేవానందరావు, ఎమ్. నానాదాను, వి.ఎస్. ఎమ్. సాలార్, ఎమ్. ఆర్. కృష్ణ, కొండా లక్ష్మణ్‌బాపూజీ, టి.అంజయ్య గార్లు 'ఆంధ్రదేశ్' విషయమయి ఎటువంటి నిర్ణయం తీసుకొనటం జరిగినా బలహీనవర్గాల ప్రతినిధుల అభిప్రాయాలు ఏమిటో తెలుసుకుని తీసుకొనటం అవసరం అన్నారు. బలహీనవర్గాలవారికి న్యాయంజరిగే నిర్ణయమే తీసుకోవాలంటే ఏ వర్గూ కాదనరు. భారతదేశంలో కొంతకాలం దాకా కొన్నివర్గాలవారికి కొన్ని సదుపాయాలు కల్పించకపోతే వారు తక్కిన వారితో సమానమయిన స్థాయిని పొందటం కష్టం అన్న సిద్ధాంతాన్ని ఇంచుమించు అందరూ అంగీకరిస్తున్నారు. విద్య, ఉద్యోగం మొదలయిన విషయాలలో వారికి ఈ సదుపాయాలు ఘనూనేవున్నారు. రాజకీయాలలోకూడా వారికి తగిన ప్రాతినిధ్యం ఇవ్వటానికి నాయకులు అందరూ ప్రయత్నిస్తూనే ఉన్నారు.

కొంతకాలంగా ఆంధ్రప్రాంతంలో చెలరేగిన ఉద్యమం ఎంత పెద్దదో నాయకులుగా చెలామణి అవుతున్న ప్రజాప్రతినిధులు గుర్తించలేదు. ఈ విషయాన్ని గుర్తించిన తరువాతనే ఎందరో దానిని బలపరచటం ప్రారంభించారు. నేటి పరిస్థితులలో నిజమయిన ప్రజల ప్రతినిధులు ఎవరో చెప్పటం అంత తేలిక కాదు. ప్రజల అభీష్టంఏమిటో పోయిన ఎన్నికలలో గెలిచినవారు ఎందరో కొంత ఆలస్యంగానే తెలుసుకొనగలిగారు.

బంగ్లాదేశ్‌లో స్వాతంత్ర్యోద్యమం బాగా ఉధృతంకాకముందు షేక్ ముజిబుర్ రెహమాన్‌గారు మరొక పాకిస్తానీ నాయకుడితో మాట్లాడుతూ తాము ముస్లిమ్‌లీగ్‌కి చెందినవారనే నని నొక్కి చెప్పారుట. ప్రజలలో అత్యధికసంఖ్యాకులు (బీహారీ ముస్లిమ్‌లని మినహాయించి కనుక) స్వరాజ్యం కోరుతున్నారని గ్రహించి వారు స్వాతంత్ర్యోద్యమానికి నాయకత్వం వహించారు.

ఆంధ్ర ప్రాంతంలో ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు కోరుతున్నది ఏమిటో ఇప్పటికీ అందరికీ తెలుస్తూనే ఉన్నది కాని, లాంఛన ప్రాయంగానయినా, ప్రజాభిప్రాయ సేకరణ జరపటం అవసరం అనిపిస్తుంది. ఇది జరపటానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. అన్నివర్గాల ప్రజల ప్రతినిధులు ఎవరో అది జరిగిన తరువాతనే స్పష్టంగా తెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్‌ని విభజించటంవలన బలహీనవర్గాలవారికి నష్టం కలుగుతుందని తొందరపడి వాదించటం సరి కాదు. మనది ప్రజాస్వామ్యం కనుక చివరి తీర్పుని ప్రజలకే వదిలివెయ్యాలి.

పంచమసర్గ

ఉష్ణార్దితాం సానునృతాసకటాక్షం
పురాపరార్ధోత్తమ నిష్కకంఠీం
సుజాత పక్ష్మాసుభిరక్త కంఠీం
వనే ప్రవృత్తామివ నీలకంఠీమ్ 25

విరహతాపానికి పాక్కిపోతూ, ధారగా కారే కన్నీటితో గద్గదకంఠియై, ఒకప్పుడు పతి ప్రసాదించిన పతకాన్ని కంఠాభరణంగా ధరించినదై, అందమైన కనురెప్పలూ, చక్కనైన కంఠమూ కలదై వనములో మయూరిలా వుండే సీతాదేవి హనుమంతుడు చూసిన రాక్షస కాంతలలో కనిపించలేదు. (అభిరక్తకంఠి అంటే సాముద్రిక శాస్త్రాన్నిబట్టి చక్కని కంఠము కలది అనిన్నీ, మధురమైన కంఠస్వరము కలది అనిన్నీ చెప్పవచ్చు. శ్రీరాముడితో కలసి వున్నప్పుడాయన ప్రేమకానుకగా ఒక పతకమిచ్చాడు. ఇప్పుడా పతకం మాత్రం ఆ తల్లి కంఠాన వున్నది.)

అప్యక్త రేఖా మివ చంద్రరేఖాం
పాంసు ప్రదిగ్ధామివ హేమరేఖాం
క్షత ప్రరూఢామివ బాణరేఖాం
వాయుప్రభిన్నామివమేఘ రేఖామ్. 26

మబ్బుకమ్మి కళాహీనమైనచంద్రరేఖలాగా, ధూళికప్పిన బంగారుతీగలాగా, గాయములో గుచ్చుకున్న బాణపు మొలికిలాగా, గాలికి చెదరిన మేఘమాలికలాగా శ్రీరాముని నియోగం వల్ల పరితపిస్తూన్న సీతమ్మ హనుమంతుని కంటపడలేదు.

సీతా మపశ్య న్నమరేశ్వరస్య
రామస్య పత్నీం పదతాం వరస్య
బభూవ దుఃఖాభిహత శ్చిరస్య
ప్లవంగమో మంద ఇవాచిరస్య 27

అలా హనుమంతుడు ఎంతో పరిశీలనగా చూశాడుగాని చక్కగా మాటాడే వారిలో వేటి అని పేర్కొనదగ శ్రీరామునినపాధర్మచారిణియైన సీతాదేవినిమాత్రం చూడలేక మరుడులాగా పొంగిపొర్లే దుఃఖానికి కుంగిపోయాడు. (సీతమ్మను చూడకపోతే సముద్రాన్ని దాటివచ్చిన ఫలితమేమిటి? వానరరాజుకి ఏమి చెప్పాలి? తనవల్ల సీతావృత్తాంతం తెలుసుందని నమ్మి గంపెడాసతో ఎదురు చూస్తూవుండే రామున దుఃఖోగం చూడడ మెలా? అని హనుమ విచారించాడు)

ఇది పంచమసర్గ

[సశేషం]

శ్రీమద్రామాయణము
సుందరకాండ
శ్రీయామిజాల పద్మనాభ స్వామిజీ

మాఊరిసమస్య

డాక్టరూ, నర్సూ లేని ఆసుపత్రి

(10 రూ॥ లు బహుమతిపొందిన లేఖ)

మా ఊరిలో వంచాయతీసమితి ఆసుపత్రి నిర్మించి 3, 4 సంవత్సరాలు కావస్తోంది. కాని ఇంతవరకూ డాక్టర్‌గాని, నర్సుగాని నియమింపబడలేదు.

పి. సుధాకరరావు,
లింగపురము, వయా జానకొండూరు,
కరీంనగర్ (తా)

సైకిల్ షాపు లేదు

కారుమూరులో 100 సైకిళ్లు వున్నా వంచరుపడితే అతికించడానికి ఎవరూ లేరు.

ఎం. పురుషోత్తమరావు, రేపల్లె (తా)
కారుమూరు (పో) గుం. జి.

గ్రంథాలయం గొడవలు

మా ఊరి పంచాయతీ గ్రంథాలయానికి లైబ్రేరియన్ వున్నాడు. అయినా ప్రజలకు పుస్తకాలుచదివే అవ్వకంలేదు. పంచాయతీ పాలకవర్గానికీ, సిబ్బందికీ గొడవలట. ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించాలి.

సుధ, అర్తమూరు,
కేరళ్ కె. సత్యనారాయణ ఆలమూరులా.
రెడ్డి, తూ. గో. జి.



పాఠకులలేఖలు

రాష్ట్ర విభజన

ఆర్యా! ఇరు పక్షాల వారు అస్పదమ్ములవలె విడిపోతామంటే, ప్రధాని వినిపించుకోకపోవడం మన దురదృష్టము. విదజన విభజన తప్ప వేరుమార్గములేదు. దానిని బ్రహ్మదేవుడు కూడా ఆపలేడు.

ఇది ప్రజాఉద్యమం. నాయకుల ఆదేశాల వల్ల సి. ఆర్. పి. అక్రమచర్యలెల్ల ఆగదు. ఆంధ్రులది న్యాయమైన కోర్కె. ముక్కోటి ఆంధ్రుల 'జై ఆంధ్ర' నినాదం శంఖారావమువలె వినబడుచున్నది. 'హైదరాబాదు' ద్రాక్షపైతం'జై ఆంధ్ర' ద్రాక్ష అయినది. ప్రత్యేక రాష్ట్రం రావడం భాయం.

ఇప్పటివరకు అనువులు బాసిన అమర వీరులకు మా 'కళాప్రియ'తరపున జోహార్లు అర్పిస్తున్నాను.

జై ఆంధ్ర
శంకర ప్రసాద్ కార్యదర్శి
'కళాప్రియ'(తెలుగుసాంస్కృతికసమితి'
9, మొదటి క్రాసువీధి వెస్ట్ సి.ఐ.టి. నగర్,
మద్రాసు—35.

తక్షణ కర్తవ్యము

ఆర్యా, నేటి పరిస్థితి చూస్తుంటే ఎంతో ఆందోళకరంగా ఉంది. ఈసమస్యకు పరిష్కారము ఎలా ఉంటుందో వూహించలేక పోతున్నాము.

ఆనాడు తెలంగాణావారు మన ఆంధ్రులను పెట్టిన బాధలు. మనము మరచిపోలేము. ఆనాడు మొదలుకుని ఈ హింసాకాండ సాగుతూనేఉంది. ఈ వాడీ ఈ అన్యాయాన్ని అరికట్టవలయును. యిరువైపుల వారు కూడ ఎడబాటును కోరుతున్నప్పుడు, కేంద్రము గోడమీద పిల్లిలాగ యింత కాలము నిరీక్షించడము మంచిదికాదు. మనము విచారించదగ్గ విషయము. తక్షణ కర్తవ్యము మన యమ్. ఎల్. ఏ. లను ఎమ్. పి. లను వెంటనే రాజీనామా చేయించిన కొంతవరకు మనందరి ఆశలు నెరవేరును.

శాసన ఎప్పుడో చేసి ఉండవలసింది, కాని యిప్పటికైన ప్రజలు గుర్తించవలయును "జై ఆంధ్ర" ప్రతిఆంధ్రుడి నోటవినవడాలి. ఆంధ్రమాత బిడ్డలము మనము సాగిస్తున్న ఉద్యమము అశయమునకు సార్థకత, లేనినాడు మనకు మన మాతకు అవమానము. ప్రతి ఆంధ్రయువకుడు, యువకులే ముందంజ వేయవలయును.

యస్. జయదేవ్,
కె. నగరం.
చిత్తూరు (జిల్లా).

సినీ - శాకారులకు విజ్ఞప్తి

ఆర్యా! ప్రస్తుతం ఆంధ్రలో ప్రత్యేక రాష్ట్ర సాధనకై చెలరేగుచున్న సంక్షోభం అందరకూ తెలుసు. ఈ మహోద్యమంలో ఎందరో తమ ప్రాణాలను బలిచేసియున్నారు. ఆంధ్రప్రజల ఆదరాభిమానమును సంపాదించియున్న సినీకళాకారులు లోగడ అనేక సార్లు ప్రజాహితమునకు పాటు పడి యున్నారు ఇప్పుడు కూడ ఆలస్యమైనా సరే, వారు ముందుకు వచ్చి ప్రజాభిప్రాయమునకు అనుగుణముగా ప్రవర్తించి, ఈ ఉద్యమంలో అనువులు బాసిన వారి కుటుంబాల సహాయార్థం, ఎన్. జి. వోల సహాయార్థం తమ శక్తికొలది విరాళాలు ఇచ్చుటకూడా చాలా సంతోషించవలసిన విషయం. ప్రజలకు వినోద, విజ్ఞానములను అందించువారు ప్రజల కష్టనష్టములలో పాలు పంచుకొనుటకూడ వారి విధి. అయితే ఈవిధంగా సహాయం చేసే విషయంలో వారిలో వారు కతలతలు, మనస్పర్థలు వద్దని నా విజ్ఞప్తి. ఆంధ్రప్రజలు, సినీ కళాకారుల వద్దనుండి కోరేది, ఎక్కువ మొత్తంలో విరాళాలు కాదు. వారికి కొలది, మనస్ఫూర్తిగా ప్రజల వెనుక నుండి, సంపూర్ణ సహకారం అందించుటయే వారు చేయవలసినవని. ఈవిషయాన్ని అందరూ గుర్తించి, తగిన విధముగా ప్రవర్తించ వలసినదని నేను విజ్ఞప్తి చేయుచున్నాను.

జయంతి సత్యనారాయణమూర్తి
2వ బి. ఎస్. సి. (ఆంధ్రవిద్యార్థి)
మదరాసు—34.

బానిసత్వము

ఆర్యా! మనకు స్వాతంత్ర్యము వచ్చి మనూరు 25 సం. లు దాటినది. కాని మన నాయకులలో బానిసత్వపు అలవాట్లు ఇంకా పోలేదు. అది మన దురదృష్టము.

దేశములోని ప్రజలందరును ఒకటే వనియు, వారికి దేశములో వైద్య, విద్య, వ్యాపార, నివాస అర్హతలు ఎచటనైనను గల వనియు వారికి తెలియదా!

పార్లమెంటులో పార్లమెంటుసభ్యులు ముక్కికి అమోదముద్ర వేసినారు. పార్లమెంటులో బిల్లుకు అమోదముద్ర పడినపుడు అది దేశములోని పౌరహక్కులకు ఆటంకము కలుగకుండా వుండవలెను గదా! కాని పార్లమెంటు సభ్యులు అలా కాకుండా ఆంధ్ర ప్రాంతములో వారిని బానిసలుగా అనగా తమ రాజధానిలో కనీస అర్హతలు లేకుండా వున్న ముక్కి బిల్లుకు అమోదముద్ర వేసినారు!

చిమటా రామకృష్ణ,
పటమట,
విజయవాడ—6.

నిజము

గీ. ఇందిరయెగాదు, ఇంద్రాణి, ఇంద్రుడైన,
లడ్డు పడలేరు ప్రత్యేకఆంధ్రమునకు
వచ్చు! ముక్కోటి ఆంధ్రుల పరువు
హెచ్చు
నిజము! నిజమిది సోదరా! నీకు
జయము!

సి. నరసింహారెడ్డి,
హెచ్. ఎమ్., పి. ఎస్.ఇ.పాఠశాల
రాచనపల్లి (అ. జి.)

ఎన్నాళ్లీ మారణహోమం

ఆర్యా, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పరిస్థితి యావద్భారతానికి తెలుసు. ఈ మారణ హోమము ఎన్నాళ్ళిలా కొనసాగాలి? ఒక్కొక్క రోజు గడుస్తున్న కొలది ఎన్ని నిండుప్రాణాలు బలౌతున్నవి? వారికోరకు ఎన్ని కుటుంబాలు హృదయ విదారకంగా విలపిస్తున్నవో ఒక్కసారి యోచించండి. అవి తల్చుకొంటే నేత్రాలు అశ్రుపూరితం గావటం లేదూ? గుండెలవిసిపోవడం లేదూ? హృదయాలలో బడబానలము రగుల్కొనటం లేదూ?

కేంద్రప్రభుత్వం, ఇంతటి గుడ్డిగా, బెల్లంకొట్టిన రాయిలా, విషయాన్ని ఈవిధంగా జాప్యం చేయటం వలన, సామాన్య ప్రజలు ఎన్ని కడగండ్లపాలౌతున్నారో ఆలోచిస్తూంటే హృదయం బద్దలవుతుంది. కేంద్ర ప్రభుత్వపు గుండె ఇంత బండగా మారటం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు. ఇటువంటి ప్రభుత్వాన్ని బడసిన మనకు అభివృద్ధి ఎక్కడ? ఈ విషయంలో ఇంత జాప్యం చేస్తున్న కేంద్రము, దేశప్రగతిని గూర్చి ఉపన్యాసాలు చేయడం హాస్యాస్పదం.

స్వదేశంలో సమస్యలు పరిష్కరించుకోలేని మనం ప్రపంచ శాంతిని గూర్చి లెక్చర్లివ్వటం, కేవలం కంఠశోషమాత్రమే కాగలదు. మన రాష్ట్రం కంటే అన్ని విధాలా వెనుకబడిన రాష్ట్రాలు, సామరస్యంతో విడిపోయి చక్కని అభివృద్ధిని సాధిస్తున్న విషయం లోక విదితము. అటువంటప్పుడు ఆంధ్ర ప్రదేశ్‌ను, రెండుగా విభజించటం వలన తలెత్తే సమస్య లేమిటో దురూహ్యము.

ఈ సందర్భంలో చలన చిత్రరంగంలో చిన్నా, పెద్దా—లేడా లేకుండా "మానవతా నిధి" ని ఏర్పరచి, తద్వారా నిస్సహాయులైన ప్రజలకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న వారికి మా హృదయపూర్వక అభినందనలు.

ఇపుడైనా ప్రజలు పడ్డున్న ఇబ్బందులను ఒకింత ఆలకించి వెంటనే ఆంధ్రప్రదేశ్‌ను రెండుగా విభజించటం, ప్రభుత్వం వారి విజ్ఞతను, పరిపాలనా దక్షతను నిరూపిస్తుంది.

బొమ్మారెడ్డి వెంకటరెడ్డి,
ప్రెసిడెంట్,
ఆంధ్ర విజ్ఞానసమితి అవడి.
మద్రాసు—14.

బాగానే ఉంది!

ఆర్యా! స్టేషన్‌లు తగులబెట్టకూడదు, ట్రాన్స్‌మిటర్లు పాడు చెయ్యకూడదు, ప్రభుత్వ ఆస్తులను నష్టపరచకూడదు, ప్రజలంతా శాంతిగా వుండాలని అనటం (అనుకోవటానికి) బాగానే వుంది, కానీ శాంతిగా ప్రజల లక్షలాది సంఖ్యలో నిరాహార దీక్షలు, సమ్మెలు, ప్రదర్శనలు జరుపుతూన్నప్పుడు ప్రభుత్వం తమకు సంబంధం లేనట్లు, తమకేమీ పట్టనట్లు వూరుకోవటం ఎందుకు? పైగా శాంతి కాముకులైన ప్రజలపైకి సి.ఆర్.పి సిబ్బందిని పంపి ప్రజల ఆత్మాభిమానాన్ని రెచ్చగొట్టడం ఎందుకు? అసలు ఇది ప్రజాప్రభుత్వ మేనా? ఈ నిరంకుశ ప్రజా పరిపాలనకు అర్థం ఏమిటి? తమ ప్రాణాల్ని తృణప్రాయంగా ఎంచిన లక్షలాది, కోట్లాది ప్రజల ఆవేదనలతో నిండిన ఆందోళనలను ప్రభుత్వం అర్థం చేసుకొనే అవసరం లేదా? పరిపాలనలోనికి రాకముందు తామూ ప్రజలమే నన్న యింగితం నేటి మన ప్రభుత్వాధికారులకు లేదా? ప్రజలే పదవుల లోనికి నెట్టబడి, మితి మీరిన స్వార్థంతో ప్రజల ప్రాణాల్నే బలిగొంటూన్న మన ప్రభుత్వాధికారులతో ఏమాత్రం మానవత్వం, పాపభీతి మిగిలి వున్నా—ఆకస్మాత్తుగా వచ్చి తగిలిన తుపాకి గుళ్ళకరుకు దనానికి గింగిలా తన్నుకుని, వేట వళువుల్లా ఎక్కడికక్కడే ప్రాణాలు విడుస్తున్న, అంగవికలు లవుతూన్న లక్షల శుభం ఎరుగని అమాయుకప్రాణుల చిత్రహింసలు అర్థమయి వుండేవి—అర్థం చేసుకునేవారు!

ప్రజల ప్రాణాల్ని తమ ప్రాణాలుగా భావించి అత్యంత శాంతి వెద్దతిలో ప్రజల కోరికల్ని అతి శ్రద్ధగా ఆలకిస్తూన్న నేటి మన ప్రజా ప్రభుత్వానికి వారి ఆస్తులకు యేవిధమైన నష్టమూ వాటిల్లకుండా చూడటం, చూడగలగటం మన కనీసధర్మం కదూ!!

కె. అమ్మాజి,
కేర్‌టేకర్ కె. భగవాన్ దాస్,
మున్సిపల్ పార్క్ వర్క్స్,
సత్యనారాయణపురం,
విజయవాడ—11.

పాటించవలసినది

ఆర్యా. ఆంధ్రోద్యమము మొదలిడి ఇప్పటికి పంద రోజులు దాటివప్పటికి శ్రీమతి ఇందిరాగాంధి ఈ ప్రజాఉద్యమమును గుర్తించకపోవటం కడు విచారకరం. ముక్కోటి ఆంధ్రులు ఈ క్రింది నియమములు ఇప్పటికే చాలామంది పాటించి నప్పటికీ యింకా చాలా మంది పాటించవలసియున్నది. కాబట్టి అందరు తప్పక యీ నియమములు పాటించి యీ "జై ఆంధ్ర" ఉద్యమమునకు పటిష్ఠత చేకూర్చ వలసినదిగా కోరుచున్నాను.

1. ప్రతి యింటిపై "జై ఆంధ్ర' పతాకము ఎగుర వేయవ యుయు.
2. ప్రతివారు "జై ఆంధ్ర"బ్యాడ్జీలను ఎల్లప్పుడు ధరించ వలయును.
3. ప్రతివాహనానికి 'జైఆంధ్ర' పతాకములను అలంకరించ వలయును. మరియు
4. సినిమాలలో చివరన 'జైఆంధ్ర' పతాకము ప్రదర్శించ వలయును.

నడిపల్లి. రామకృష్ణ,
పి. వి. ఎస్. ఎస్. కళ్ళ,
భ్రమరాంబపురం,
కృష్ణలంక విజయవాడ—2.

ఆంధ్రులపై ద్వేషం

ఆర్యా, ఆంధ్రప్రదేశములో శాంతి భద్రతలు నెలకొల్పు మిషతో సి.ఆర్.పి. సైనిక మూకల జరుపు మారణహోమాలు బంగ్లాదేశములో యూహ్యాబాబు జరిపించిన ఘోరకృత్యాలకు మించినవిగా మదరాసులో నున్న మాకు సహించలేని, భరించలేని నా ఆంధ్ర రక్తాన్ని ఉడుకెత్తించుచు ఆక్రోశధారలను ప్రవహింపజేయుచున్నది. ప్రభుత్వమునకు ఆంధ్రులపై ఇంటి అసూయ ద్వేషములకు కారణము దురూహ్యము. సి.ఆర్.పి. తుపాకిగుండ్లకు అశువులు బాసిన అమరవీర ఆంధ్రసోదరులకు జోహారులు. అమరవీర సోదరులను గన్న వీరమాతల కంటిధారలు మహాగ్నిజ్వాలలై ఆంధ్రుల ఆశయసిద్ధి అచిరకాలములో సిద్ధించుగాక.

అడివి వెంకటసుబ్బారావు,
30 46 షేర్‌ఖాన్ గార్డెన్,
మదరాసు—24.

ఆయిన శక్తి అకులోనూ...

ఎదుటివాడి కంట్లోనీరు తుడవటంకాదు
నీకంట్లో నలుసుముందు వెలికితీసుకో
"వియత్నాం, వియత్నాం"
అంటూ విదేశాలు తిరిగటంకాదు,
స్వదేశంలో మారుమూలల్లోని
దున్నలు చల్లార్చు!

కె. వేణుగోపాల్,
సి బి—41, సి.కాంప్లెక్స్,
కర్నూలు.

శ్రీలకళాశాలవద్ద కొత్తగా ప్రారంభించబడిన విరాహారదీక్షా శిబిరంలో దీక్షలో పాల్గొంటున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్. జి. వోలు, జి. వోలు.

దినఫలం

17-2-1973 శనివారం

ఈ సం. 1894 మాఘమాసం 28

నూతన వ్యవహారాలకు

ఫిబ్రవరి 17 శనివారం — సాయంత్రం గం 3—37 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిదికాదు.

18 ఆదివారం — తిథిమంచిది. నక్షత్రం మంచిదికాదు.

వివాహాలకు

ఫిబ్రవరి 17 శనివారం — సాయంత్రం గం 3—37 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. ఉదయం గం 6—44 వరకు నక్షత్రం మంచిదికాదు. (మాసనయోగం మంచిది తరువాత సామాన్యం (పద్మయోగం మంచిది)

18 ఆదివారం — తిథిమంచిది. నక్షత్రం మంచిదికాదు. (చత్రయోగం మంచిది.

(వర్జ్యము, దుర్ముహూర్తము దుగుడు నించవలెను).

మేషం:— పుత్రివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. ఆరోగ్యం బాగుంటుంది. విద్య కాలక్షేపాల్లో పాల్గొంటారు. అశ్విని నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

వృషభం:— మీ మంచితనమే కొన్ని వ్యవహారాల్లో మీకు యిబ్బందిని కలిగిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. బంధువులకు సహాయం చేస్తారు. పుణ్యకార్యాలు చేస్తారు. రోహిణి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం:— వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది. సహవాసములో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. నవ వస్త్రాలంకారాలు లభిస్తుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కర్కాటకం:— మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ ప్రతిభ రాణించగలదు. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగాఉంటాయి. ఆశ్లేష నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

సింహం:— ఇదివరకు మీ కార్యక్రమాల్లో యేర్పడిన చికాకులు తొలగిపోతాయి. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. ఆరోగ్యం బాగుంటుంది. మఖా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కన్య:— ఉద్యోగంలో మెప్పుకురాని కార్యభారాన్ని వహిస్తారు. సాహసములో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. దైవకార్యాలు నెరవేరతాయి. ఆరోగ్యం బాగుండదు. హస్త నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తుల:— వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్యకళారంగాల్లో మీ కృషి రాణించగలదు. మిత్రుల సహాయం లభిస్తుంది. స్వాతీ నక్షత్ర జాతకులుమాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం:— అధికారుల వలన ఒత్తిడి వలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. ఉద్యోగంలో గౌరవప్రాబల్యాలు బాగుంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

ధనుస్సు:— రాబడిసంబంధకార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. మూలా నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

మకరం:— కొన్ని వ్యవహారాల్లో అందోళన కలుగుతుంది. వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. ప్రయాణాల్లో ప్రయాసకలుగుతుంది. అవసరమైన వ్యయం బరుగుతుంది. శ్రవణ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం:— ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరుతుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. పూర్వాభద్రా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

మీనం:— కొన్ని వ్యవహారాల్లో మీరు అనుకొనేని ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. రాజకీయ వ్యవహారాల్లో క్రమ కలుగుతుంది. సాటివారితో వాద ప్రతివాదాలు తగవు. ఉత్తరాభాద్రా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

—మహేష్

గోల్కొండ సమీపంలో శ్రీమతి సులోచనా సరోత్తమరెడ్డి ప్రారంభించిన విరాహారదీక్షా శిబిరంలో మాజీమంత్రి శ్రీమతి రోదామిస్త్రీ, డా. చెన్నారెడ్డి, శాసనసభ్యులు శ్రీ వెంకటరామరెడ్డిలను కూడా చిత్రంలో చూడవచ్చు.

టైగర్ మదన్

32

పతంజలిసేథీ రామ్‌వాయేర్కర్



అనంతపురంలో

ప్రత్యేకాంధ్ర వుద్యమకారులచే ఎక్స్‌ప్రెసు, పాసింజరు రైలు పెట్టెలకు నిప్పు

వెల్లూరు జిల్లాలో రైలు మార్గంపై ఫిష్‌ప్లేట్లు బోల్టులు తొలగింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : ప్రత్యేకాంధ్ర రాష్ట్రవుద్యమకారులు నిన్న అనంతపురంలో బెంగుళూరు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు రెండవ తరగతి పెట్టెలో సీట్లకు, మరోక పాసింజరు రైలు బోగీకి నిప్పు పెట్టినట్లు వేకిక్కడికి అందిన అధికార శర్తమానం తెల్పుతోంది.

అగ్నిమాపక యంత్రం సహాయంతో బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ రెండవ తరగతి కంపార్టుమెంటులో అగ్నిని ఆర్పుటకు యత్నం జరుగుతూ వుండగా ఒక పోలీసు కాన్‌స్టేబుల్ గాయపడి స్పృహతప్పిపోయాడు.

కృష్ణాజిల్లాల నిన్న మోటూరు రైల్వే స్టేషను సమీపంలో కొంతమంది వుద్యమకారులు టెలిఫోను తీగెలను త్రెంపివేసి స్తంభాలను కూలద్రోశారు.

వెల్లూరుజిల్లాలో రైల్వే మార్గంమీద ఫిష్‌ప్లేట్లు బోల్టులు తొలగించబడినవి.

పరంగల్లులో నిన్న హైస్కూళ్లు జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రత్యేకతెలంగాణా కోరుతూ తరగతులను బహిష్కరించి వూరేగింపు జరిపారు. ఊరేగింపుదార్లు, నూర్గంలో కొన్ని దుకాణాల కిటికీల అద్దాలను పగులగొట్టారు. వాహనాలను పాడుచేసి దిష్టిబొమ్మలను తగులబెట్టారు.



తణుకు పోలీసు స్టేషన్‌పై నాటుబాంబు ప్రయోగం

ఏలూరు, ఫిబ్రవరి 16 : నిన్న తెల్లవారు రూమున తణుకులో ఒక పోలీసు స్టేషన్‌పై నాటు బాంబు ప్రయోగించబడింది. అది ప్రేలి పెద్ద శబ్దం వచ్చింది. ప్రేలుడు సంభవించినచోట గాజు ముక్కలు. ఇనుపముక్కలు కనిపించాయి. పోలీసు స్టేషన్‌కు ఎలాంటి నష్టం కలుగలేదు. దర్యాప్తు జరుగుతున్నది.

ఫిబ్రవరి 25 వరకు విద్యాసంస్థల మూసివేత

శాంతి, భద్రతల పరిస్థితి దృష్ట్యా జిల్లాలో అన్ని పాఠశాలలను, కళాశాలలను ఫిబ్రవరి 25వ తేది వరకు మూసి ఉంచడం జరుగుతుందని కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజులు ప్రకటించారు. సమ్మెలో పాల్గొనని ఉపాధ్యాయులకు సమ్మె కాలానికి సెలవు ఇవ్వడం జరుగుతుందనీ, మిగతావారికి ఈ సరుపాయం ఇవ్వబడదనీ ఆయన వెల్లడించారు.

పెట్రోలు, డీసెల్ ఆయిల్ కొరత

చుమురు శుద్ధి కర్మాగారాలనుంచి పెట్రోలు డీసెల్ నూనెలకు జిల్లాలో కొరత ఏర్పడింది. తణుకు, భీమవరం, నరసాపురంలో డీసెల్ ఆయిల్ లభించకపోవడంవల్ల స్టైవేటు మోటారు వాహనాలు రాకపోకలు నిల్చిపోయాయి. చక్కెర ఫ్యాక్టరీ పనికి దెబ్బతగిలింది. సినిమాల వినియోగదారులకు సంపీణి చేసే నిమిత్తం పెట్రోలు డీసెల్ నూనెల నిల్వలను తెప్పించేందుకు కలెక్టరు చర్యలు తీసుకున్నారు.

చెక్ పోస్టుల ఏర్పాటు

సంఘ వ్యతిరేక శక్తులు అక్రమంగా ప్రేలుడు పదార్థాలను రవాణా చేయకుండా చూచేందుకు కలెక్టర్ జిల్లాలో అన్ని ముఖ్యమైన చోట్ల సాయుధ చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు.

ఆంధ్ర ప్రజావాహిని పికిటింగ్

విజయవాడ, ఫిబ్రవరి 16 : ఈ రోజు తెల్లవారుజామున 5 గంటల ముండి సత్యనారాయణపురం రైల్వేస్టేషనుపై ప్రజావాహినికి చెందిన సుమారు 200 మంది జైఆంధ్రంపు చేసి 3 గ్రూపులుగావిడి, పికెటింగ్ జరిపారు. ఆంధ్ర ప్రజావాహిని మహిళా విభాగపు కన్వీనర్ ముళ్లపూడి కామేశ్వరమ్మ ఆంధ్ర ప్రజావాహిని కన్వీనర్ శ్రీ చిన్నారావు ఈ మూడు గ్రూపులను నడిపించి పికెటింగ్ నిర్వహించారు. మొదటిగ్రూపుకు ఆంధ్ర ప్రజావాహిని రెండవ భాగం అధ్యక్షులు ఎన్. జి. వో. కృష్ణారావు కార్యకర్తలు టీరెళ్ల పూర్ణచంద్రరావు మద్దివెంకట అప్పారావు రెండవ గ్రూపుకు సారధ్యం వహించారు. మూడవ గ్రూపుకు పి. అన్నపూర్ణ, శ్రీ చిన్నారావు, పణిరాజకుమారి సారధ్యము వహించి ఆరెస్టు అయినారు. జైఆంధ్ర నినాదాలు చెవుతూ ప్రత్యేకరాష్ట్రము కావాలి, పోలీసులు ఉద్యమములో చేరాలని, రైలు కూత ఆంధ్రలో వినబడకూడదని నినాదములు చేశారు.

పాలిటెక్నిక్ విద్యార్థులు

విజయవాడ, ఫిబ్రవరి 16 : ఈ రోజు ఉదయం 10 గంటలకు సత్యనారాయణపురం రైల్వేస్టేషనువద్ద మహిళలు, విద్యార్థులు, శాంతియుతంగా పికెటింగ్ చేస్తూండగా లాటీచార్జీచేసి, ఆరెస్టు చేయడం, ముఖ్యముగా పికెటింగ్‌కు వచ్చుచున్న స్త్రీలను పిల్లలను పికెటింగుకు రానివ్వకుండా వారిపీద లాటీఛార్జి చేయడం గర్హనీయమని విజయవాడ గవర్నమెంటు పాలిటెక్నిక్ విద్యార్థి వాయకుడు (విద్యార్థి కార్యాచరణ సభ్యుడు) బి. కిషోరు, తీవ్రంగా ఖండించారు.

ఈ రోజు జరిగిన పికెటింగులో పాలిటెక్నిక్ విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

APSRTC
ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్
ఫారం—ఎస్. టి. యు.
స్కీమ్ నెం. 35 ఆఫ్ 1973
(1964 ఆంధ్రప్రదేశ్ మోటార్లు వాహనముల చట్టములోని నిబంధనలయొక్క 315 నిబంధన ననుసరించి)

సమర్థవంతమైన, తగినంతగా, పొదుపుగా, సక్రమమైన నిర్వహణతో కూడిన రోడ్ రవాణా సర్వీసుల అవసరాన్ని దృష్టిలో పుంచుకొని, ఈ క్రింది 1 షెడూలులో గల ప్రాంతము/మార్గములలో ప్రజా యోగ క్షేమము దృష్ట్యా రోడ్డు రవాణా సర్వీసులను ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ నిర్వహించవలసియున్నదని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రాయము కలిగియున్నది.

ఈ మేరకు రాష్ట్ర రవాణా సంస్థ షెడ్యూల్ II నందు కనబరచిన విధముగా ఒక పథకమును రూపొందించి, సదరు పథకమును 1939 మోటారు వాహనముల చట్టము సెక్షన్ 68—సి క్రింద ప్రజల యెరుకకు నిమిత్తము యీ క్రింద ప్రకటింపబడుచున్నది.

షెడ్యూలు — I

1	ఉద్దేశించిన పథకమునకు సంబంధించిన ప్రాంతము లేక మార్గము.	కర్నూలు—నాగలమర్రి.

షెడ్యూలు — II

1.	మార్గము (బయలుదేరు స్థలము గమ్యస్థానము మరియు మార్గ మధ్యమములోగల ముఖ్య స్టేషనులు, మరియు మార్గం యొక్క దూరం)	కర్నూలు—నాగలమర్రి—పాపాయపేట, పంద్యాల, ఆళ్లగడ్డ మీదుగా (144కిలోమీటర్లు)	
2.	బస్సునుసర్వీసు లేక మఫిసిల్ సర్వీసా, మఫిసిల్ సర్వీసు అయిన యెడల, సదరు సర్వీసు సాధారణ సర్వీసా లేక ఎక్స్‌ప్రెస్ సర్వీసాతెలుపవలెను.	స్టేజి క్యారేజి, మఫిసిల్ సర్వీసు	సాధారణ సర్వీసు
3.	పూర్తిగా లేక పాక్షికముగా లేక యితర విధముగా యితర వ్యక్తులను తొలగించి. స్టేట్ ట్రాన్సుపోర్టు అండర్ టేకింగు ఒక్కొక్క రూటులో నడుపవలసిన ట్రిప్పుల సంఖ్య	ఈ క్రింద వివరించియున్ని నోటునందు గల వరకు పోను యితర వ్యక్తులను పూర్తిగా మినహాయించి ఒక్క బస్సు నడుపుటకు ఉద్దేశింపబడినది.	
	(ఎ) పైనకు	సెలూన్	
	(బి) సీటింగు కపాసిటీ	31 నుండి 54 వరకు సీటింగు కపాసిటీ.	
4.	పూర్తిగా లేక పాక్షికముగా లేక యితర విధముగా యితర వ్యక్తులను తొలగించి స్టేట్ ట్రాన్సుపోర్టు అండర్ టేకింగు ఒక్కొక్క రూటులో నడుపవలసిన ట్రిప్పుల సంఖ్య.	ఈ క్రింద వివరించియున్ని నోటు నందు గల వరకు పోను యితర వ్యక్తులను పూర్తిగా మినహాయించి ఒక విండు ట్రిప్పు నడుపుటకు ఉద్దేశింపబడినది.	
5.	ఈ బండ్లను నడుపుటకు ఉద్దేశింపబడిన వేళల వివరములు	వేళల వివరముల స్టేటుమెంటు జతపర్చబడియున్నది.	
6.	సర్వీసు నిర్వహణకు, మరియు ప్రత్యేక సమయములకు తగు యేర్పాట్లు చేయుటకు రిజర్వులో ఉంచదలచిన స్టేజి క్యారేజీలసంఖ్య	షెడ్యూల్డు సర్వీసులను నడుపుటకు కావలసిన మొత్తము సంఖ్యలో 12½% రిజర్వులో ఉంచబడును.	
7.	ఈ బండ్లను నిలిపివుంచుటకు, మెయింటెయిన్ చేయుటకును మరియు మరమత్తు చేయుటకు ఉద్దేశింపబడిన ఏర్పాట్లు.	ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. కి ప్రస్తుతము గల మరియు నిర్మింపవ ఉద్దేశింపబడిన డిపోలు యీ బండ్లను నిలిపి వుంచుటకు మెయింటెయిన్ చేయుటకు మరియు మరమత్తులు చేయుటకు తగిన యేర్పాట్లు చేయుము.	
8.	ప్రయాణికుల సౌకర్యము మరియు సుఖమునకు చేయదలచిన యేర్పాట్లు ;	ముఖ్యమైన ట్రాఫిక్ పాయింట్లవద్ద బస్ స్టేషనులు, మరియు రోడ్డు ప్రక్కన షెల్టర్లు నిర్మించే ఉద్దేశ్యం గలదు. దీనికి తోడుగా చేసే కాలములో ముఖ్యమైన స్థలములందు త్రాగుటకు మంచినీటి వసతులు యేర్పాటు చేయబడును. బస్ స్టేషనులు నిర్మింపదలచిన ముఖ్యమైన ట్రాఫిక్ పాయింట్లవద్ద స్టైమ్ టేబులు ప్రదర్శింపబడును.	
9.	సర్వీసులకు సంబంధించిన స్టైమ్ టేబిల్ కాపీలను మార్గముమీద గల స్టాండులు మరియు పోస్టాఫీసు వద్ద ప్రకటించవలని యున్నందున అందుకై చేయబడిన యేర్పాట్లు వివరములు	ప్రయాణికులు, మరియు వారి స్వంత పనికలుకు తోడుగా వార్తా పత్రికల పార్శిళ్లు, స్వంతదారులు వెంట పోనుపంపే పార్శిళ్లు, పోస్టల్ మెయిల్ సంచులు తీసికొనిపోవుటకు అనుమతింపబడును.	
10.	ప్రయాణికులతో పాటుగా పనికులు కూడా తీసికొనిపోవుటకు అనుమతించవలెనన్న ఉద్దేశ్యము గలదా.		
11.	స్టేట్ ట్రాన్సుపోర్టు అండర్ టేకింగు తెలుపదలచిన మరియేదైన యితర సమాచారము.		

స్థలము : ముషీరాబాద్,
హైదరాబాద్—20.
తేది : 30—1—73.

సంతకము: (కే.వి.ఎస్.సూర్యనారాయణ)
హోదా: జనరల్ మేనేజర్,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్, (రాష్ట్ర రవాణా సంస్థ)

ఈ స్కీముయొక్క నిబంధన : 1. ఈ స్కీముపలన నిర్లక్ష్యపబడినవారు :
(ఎ) ఇతర రాష్ట్ర రవాణా సంస్థలు.
(బి) ప్రస్తుతము ఉద్దేశించిన లేక యిదివరకే ప్రకటింపబడిన మఫిసిల్ లేక టవున్ సర్వీసు రూట్లయందు 8 కిలోమీటర్లకంటే అధికమైన పోవర్ లాపింగులేని రూట్ల తాలూకు స్టేజి కారేజి పర్మిట్లు గలవారు.

స్కీము నెం: 35/73 నకు అనుబంధము:

కర్నూలు—నాగలమర్రి (పాపాయం, పంద్యాల మార్గము మీదుగా)

		గం.	ని.			గం.	ని.
కర్నూలు	పోక	16	15	నాగలమర్రి	పోక	5	10
పాపాయం	రాక	18	10	ఆళ్లగడ్డ	రాక	5	45
	పోక	18	15		పోక	6	00
పంద్యాల	రాక	19	00	పంద్యాల	రాక	7	45
	పోక	19	15		పోక	8	00
ఆళ్లగడ్డ	రాక	20	35	పాపాయం	రాక	8	45
	పోక	20	45		పోక	8	50
నాగలమర్రి	రాక	21	25	కర్నూలు	రాక	10	45

విజయవాడలో పట్టాలు పెరికివేత

(1 వ పేజీ తరువాయి)

ధృత్యాన్ని లింకించేవారు. చేరారు. పట్టాలలో అలిరద్దీగా ఉండే ప్రాంతంగుండా ఈ రైలు మార్గం వెళ్తూండటంతో వేల మంది జనం ఉదయంనుంచే పోగైనారు.

రైలు మార్గంపై విధ్వంసకాండ

సుమారు 10—30 గంటలవేళ ఈ రైలు మార్గంపై విజయవాడ గాంధీనగరం, సత్యనారాయణపురం అనే రెండు పేటల మధ్య గల రైలుగేటువద్ద ఆందోళనకారులు పాత ఇనుపకడ్డీలు, యినుప పాతరైల్వే స్లీపర్‌లు మొదలైనవి తెచ్చి లురనై ముప్పైగజాల మేర అడ్డంగాపరిచారు.

లోగడ ఆందోళనకారుల కోసార్నికి కాలిపోయిన ప్రభుత్వ శకటం శిథిల మైనదానిలో ఇంకా పాతయినుపసామానులు తెచ్చిపెట్టి దానిని రైలు పట్టాల మధ్య పడవేశారు.

కొన్ని వందల మంది యువకులు,బాలురు రైలు పట్టాలపై ఫిష్‌ప్లేట్‌లను తొలగించే ప్రయత్నం ప్రారంభించారు. సరిగా యిదే సమయంలో కొన్ని వందలమంది స్త్రీలు సత్యనారాయణపురం రైలుస్టేషన్ దగ్గరజై ఆంధ్ర నినాదాలతో మహోధృతమైన పికెటింగ్ చేశారు.

జిల్లాకలెక్టర్ శ్రీ వేణుగోపాల్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సుబ్రహ్మణ్యం, రైల్వే ఎస్. పి. చంద్రశేఖర్, స్పెషల్ ఆఫీసర్ అదనపు మాజీస్ట్రేట్ శ్రీ జి. పి. రావు, డి. ఆర్. వో. శ్రీ నాగభూషణం, డి. ఎస్. పి. శ్రీ మురళీధర్ ప్రభృతి అధికారులంతా, శాంతి భద్రతల రక్షణను స్వయంగా పర్యవేక్షించారు.

మండు టెండలో రైలు మార్గంపై నాలుగైదు ఫర్లాంగులమేర స్త్రీలు, బాలురు పదే పికెటర్‌లు కూర్చుని రైల్వే కాలనీలోనుంచి సిబ్బందిని రానివ్వలేదు. పికెటింగ్ చేస్తున్న వారిలో కొందరు రైల్వే ఉద్యోగుల కుమారులు కూడా ఉన్నారని తెలిసింది.

నేటి ఉదయం తాటి విడత అరెస్టు అయిన వారిలో విజయవాడ స్వతంత్రసేన స్త్రీలు యువకులు వున్నారు. పోలీసులు మధ్యాహ్నం పన్నెండుగంటలవేళదాకా, ఒకజట్టు తరువాత ఒక జట్టుగా ఆరు లారీలనిండా కొన్నివందల మంది స్త్రీలను, పురుషులను, బాలురను అరెస్టుచేసి రైల్వే పోలీస్‌స్టేషన్‌లకు అప్పగిస్తూ వచ్చారు. ఈలోగా సత్యనారాయణపురం గేటుకు విజయవాడ స్టేషన్‌వేపు రైలుమార్గంపై ఆందోళనకారులు ఒక రైలు పట్టాను పెరికివేశారు. నేటి పికెటింగ్‌లో ప్రత్యేక రాష్ట్రం మా ధ్యేయం, రక్తం చిందిస్తాం రాష్ట్రం సాధిస్తాం, ఎత్తినజెండా దించే ప్రశ్నలేదు అంటూ దిక్కులు పిక్కటిల్లే నినాదాలు చేసిన వారిలో స్త్రీలే ఎక్కువ. స్వతంత్రసేన, యునైటెడ్ స్టూడెంట్స్ అసోసియేషన్, ఆంధ్రసేన, పి. జి. స్టూడెంట్స్ సంఘం, ఐ. టి. ఐ. పాలిటెక్నిక్ విద్యార్థులు, సీ కాని సంఘం (బాబాజీపేట) జై ఆంధ్ర కార్యాచరణ సమితి (శ్రీనగర్) ఎక్స కార్యాచరణ సమితి, సత్యనారాయణపురం) ప్రజా సంఘం, ట్రేడ్స్ కౌన్సిల్ సెంటరు, ఆంధ్ర యువజన పరిషత్, జై ఆంధ్ర యువసేన, జై ఆంధ్ర స్పోర్టు ఎసోసియేషన్, శ్రీనగర్ లాల్‌బహదూరు యూత్ ఫ్రాటర్నిటీ మున్నగు ఇంకా ఎన్నో సేనలు సంస్థలు వున్నాయి.

విద్యార్థులపై లాటీ చార్జీ

విజయవాడ, ఫిబ్రవరి 16 : నేటి ఉదయం ఎస్.ఆర్.ఆర్, సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ఏక్షన్ కమిటీవారు రాష్ట్ర చేనేత సహకార సంఘ కార్యాలయాన్ని ముట్టడించేశారు. అటుతరువాత సత్యనారాయణపురం రైల్వే కాలనీవేపు వెళ్తూండగా, సుమారు పన్నెండుప్రాంతంలవేళ వారిపై సి.ఆర్. పి. వారు లాటీలు ప్రయోగించారు. విద్యార్థులలో కొందరికి గాయాలైనాయి.

స్వతంత్రసేన నాయకుని ప్రకటన

నేటి వుదయం రైల్వేకాలనివద్ద స్వతంత్ర సేనవారు పికెటింగ్ చేస్తున్నప్పుడు సి.ఆర్. పి. వారు పికెటర్‌లను డొక్కలలో పొడిచారని స్వతంత్రసేన నాయకులు శ్రీ యం. సి. మోహన్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యమాలను దమర్జన్య చర్యలతో అణచలేరని కూడా లూ నాయకుడు పేర్కొనారు.

ఆంధ్ర ఉపాధ్యాయ కార్యాచరణ సంఘం, ఫెడరేషన్‌ల మధ్య సఖ్యత

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఏకతాటిపై పోరాడాలని, సమ్మె కొనసాగించాలని నిర్ణయం

విజయవాడ, ఫిబ్రవరి 16 : ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం జరిగే పోరాటాన్ని ఏకతాటిపైకి ముందుకుతీసుకొనిపోయేందుకు తమ కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ, సంయుక్త కార్యక్రమాన్ని ఉపాధ్యాయులకు అందజేయడానికి నేడికక్కడ జరిగిన ఆంధ్ర ఉపాధ్యాయుల కార్యాచరణ సంఘం, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రతినిధుల సంయుక్త సమావేశం నిర్ణయించింది.

సమావేశానికి కార్యాచరణసంఘంఅధ్యక్షుడు శ్రీ సి. సీతారామరెడ్డి అధ్యక్షత వహించారు. కాకాని గిల్డ్‌హాల్‌లో ఈ సమావేశం జరిగింది.

ప్రత్యేకాంధ్ర రాష్ట్రసాధనకు ఉద్దేశించిన దశలవారీ కార్యక్రమం గురించి, ప్రస్తుత దీర్ఘకాలిక సమ్మె గురించి ప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్‌అధ్యక్షులు శ్రీ మారుపుబాలకృష్ణమ్మ కార్యాచరణ సంఘం కార్యదర్శి శ్రీ వి. ప్రభాకరరావు నివేదికలు సమర్పించారు.

ఇప్పటికే ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధన సంయుక్త కార్యాచరణ సమితిలో చేరని సంస్థలు వెంటనే చేరి సమైక్యంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని వివిధ సంస్థల్ని వ్యక్తులను కోరుతూ సమావేశం తీర్మానించింది. వర్తకులు నిత్యజీవితావసర వస్తువుల ధరలను పెంచక సరసమైన రేట్లకు అమ్మాలని కూడా తీర్మానించారు.

ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం, శ్రీ ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులు ఆంధ్రోద్యమంలో చేరవందుకు తమ విచారాన్ని ప్రకటిస్తూ, వెంటనే ప్రత్యేకాంధ్రోద్యమంలో చేరాలని వారిని పెచ్చరించారు.

పబ్లిక్ సర్వీసు కమీషన్, రిజర్వుబ్యాంక్, రైల్వే సర్వీసు కమీషన్ మున్నగు పరీక్షలు, రిక్రూట్‌మెంటులు, కార్యక్రమాన్ని ప్రత్యేకాంధ్రోద్యమం ముగిసేంత వరకు వాయిదా వేయాలని సమావేశం కోరింది. ఉపాధ్యాయులు సమ్మెలో ఉండి మూడు నెలల నుండి జీతాలు లేక బాధపడుతున్నారని, వారికి అప్పులు,ఆర్థిక సహకారం అందించే ఏర్పాట్లు చేయవలసినదని, ఆంధ్ర సంయుక్త కార్యాచరణ సమితిని, ప్రజలను, వ్యాపార సంస్థలను సమావేశం కోరింది.

ఈ నెల 20న బంగోలులో ఉపాధ్యాయ సంఘాల సంయుక్త మండలి సమావేశమై భవిష్యత్ కార్యక్రమం రూపొందిస్తుంది. ఆ నాడు ఒంగోలులో జరిగే జిల్లా సదస్సుకు అన్ని సంఘాల ఉపాధ్యాయులు హెచ్చు సంఖ్యలో హాజరు కావాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

ఆంధ్ర ఎలిమెంటరీ కాలేజి టీచర్సు అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ వి. వి. కృష్ణారావు, ఆంధ్ర మున్సిపల్ టీచర్సు యూనియన్ నాయకులు శ్రీ డి. లక్ష్మీపతిరాజు, ఆంధ్ర ప్రధానోపాధ్యాయుల సంఘ అధ్యక్షులు శ్రీ అదినారాయణ, శ్రీ పి. వెంకటేశ్వర్లు, కానూరి చంద్రశేఖరరావు శ్రీ ఎం. గోపాలకృష్ణమూర్తి తదితరులు చర్చలలో పాల్గొన్నారు.

సుదీర్ఘ చర్చలనంతరం ఇకనుండి ఆంధ్ర ఉపాధ్యాయ కార్యాచరణ సంఘం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యక్రమాలు సంయుక్తంగా భవిష్యత్తులో మరింత క్రమశిక్షణతో ఉపాధ్యాయులను చైతన్యవంతంచేసి, ఏకతాటిపై ప్రత్యేకాంధ్ర పోరాటాన్ని ముందుకు తీసుకుని పోవుటకు తమ కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ, సంయుక్తంగా కార్యక్రమాన్ని ఉపాధ్యాయులకు అందచేయుటకు నిర్ణయించారు. దీనికను గుణ్యంగానే క్రింది స్థాయిలో గూడా సమన్వయంగా కార్యక్రమాలు అమలు జరుపాలని ఆయా సంఘాల అనుబంధ సంస్థలను, ఉపాధ్యాయులను ఆదేశించారు.

విజయవంతంగా సమ్మె సాగిస్తున్న శ్రీకాకుళం, విశాఖ, గుంటూరు నెల్లూరు, చిత్తూరు తూర్పు పశ్చిమ గోదావరి తదితర జిల్లాల, నాగార్జున సాగర్ ఉపాధ్యాయులను అభినందిస్తూ సమ్మెను కొనసాగించాలని, ఇంతవరకు తలపులలోనున్న జిల్లాల్లో పాఠశాలలు తెరచిన మరునటి దినంనుండి సమ్మెలో చేరాలని, ప్రస్తుతం సాగిస్తున్న రిలే నిరాహార దీక్షలు, ప్రదర్శనలు, సభలు తదితర కార్యక్రమాలతోబాటు, పికెటింగులు, ఘెరావోలు, కూడా జరపాలని ఆంధ్రలోని అన్ని వర్గాలకు సంబంధించిన లక్షమంది ఉపాధ్యాయులను సమావేశం కోరింది.

డిటెన్యూల విడుదల, శిక్షణా చర్యలు, బర్తరఫ్‌లు రద్దుచేసి, కాల్పులపై న్యాయ విచారణ జరిపి, మృతుల కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించేందుకు కేంద్రంచే అంగీకరింప చేసేందుకు కృషిచేయకుండా ప్రశాంత పరిస్థితులు ఏర్పడనట్లు చేయకుండా రాష్ట్ర గవర్నరు సంపోదారు శ్రీ నరీన్ పాఠశాలలకు ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయి విద్యా సంవత్సరం రద్దు కాకుండా చూడాలని పదే పదే ప్రకటించడం పట్ల సమావేశం తీవ్రనిరసనను తెలిపింది.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధన సంయుక్త కార్యాచరణ సమితివారు భవిష్యత్తులో ఇచ్చే ఆందోళన కార్యక్రమంలో ప్రజల యిబ్బందులను ప్రధానంగా దృష్టిలో పుంచుకోవాలని ఆందోళనా కార్యక్రమంలో రవాణా సౌకర్యము గూర్చి పున: పరిశీలన చేయాలని కోరారు

— — — :o:— — —

బసిరెడ్డి మూర్తిరాజు హైదరాబాద్ రాక

హైదరాబాదు, ఫిబ్రవరి 16 : మాజీ మంత్రులు శ్రీ బసిరెడ్డి శ్రీ మూర్తిరాజు ఇవాళ మధ్యాహ్నం విమానంలో ఢిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చారు.

ప్రభుత్వ కాలేజి విద్యార్థులపై లాటీ ఛార్జీ

విజయవాడ, ఫిబ్రవరి 16 : ఎస్. ఆర్. ఆర్. సి.వి.ఆర్. ప్రభుత్వ కళాశాల విద్యార్థి యూనియన్ నాయకుడు శ్రీ ఎస్. ఎస్. ఆర్. మోహన్‌కుమార్ ఇలా తెలియజేస్తున్నారు.

ఈ ఉదయం 10 గంటలకు, స్థానికయన్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. కళాశాల విద్యార్థులు శ్రీ యన్. యస్. ఆర్. మోహన్‌కుమార్ నాయకత్వాన, పికెటింగ్ జరిపారు. ప్రభుత్వకార్యాలయములు మూసియున్నప్పుడు, చేనేత సహకార సంఘాల కార్యాలయం తెరవియున్నదిగాన, విద్యార్థులుశాంతియుతంగా పికెటింగ్ జరిపి మూయించివేసినారు. తర్వాత సత్యనారాయణపురం రైల్వేస్టేషన్‌వద్ద పికెటింగ్ జరుపు సందర్భమున, సి.ఆర్.పి. జై ఆంధ్ర నినాదము లిచ్చుచున్న విద్యార్థులను దుర్భాషలాడుతూఅమానుషరీతిలాటీఛార్జీ జరిపినారు. ఇంటర్ విద్యార్థియైన, అంజనేయుల్ని, వెంటనే చికిత్సకై ఆసుపత్రికి పంపారు. మోహన్‌కుమార్, శ్రీ ఎస్. యు. ఒ. నరసింహారావు రావ్ మోహన్ తీవ్రముగా గాయపడ్డారు''

ఈదర్యర్థ్యకాండను, శ్రీమోహన్‌కుమార్ తీవ్రంగా ఖండించారు, విద్యార్థులను శాంతియుతంగా ఇండ్లకు పంపివేశారు.

బిల్ సిరాతో
ఏ కలమైనా మంచిదే
తయారు చేయువారు:
ఇండస్ట్రియల్ రిసెర్చి కార్పొరేషన్
మద్రాసు-41 మరియు బెంగళూరు-3

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 7

Applications are invited for undermentioned posts. Age as on 1-1-1973 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for certain categories of displaced persons from erstwhile East Pakistan, repatriates from Burma and Sri Lanka, and for persons who migrated from East African countries of Kenya, Uganda and the United Republic of Tanzania. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Dholpur House, Shahjahan Road, New Delhi-110011. Requests for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms, indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from erstwhile East Pakistan who migrated on or after 1-1-1964 but before 25-3-1971 and to repatriates from Burma and Sri Lanka who migrated on or after 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 20th March, 1973 (2nd April, 1973 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Revenue receipts not acceptable.

One post at S. No. 19 permanent. Ten posts at S. No. 9 and posts at S. Nos. 11 and 16 permanent but appointment will be made on temporary basis. Posts at S. Nos. 1, 2, 4, 5, 6, 7, 8, 10, 12, 13, 14, 16, 18 and twenty-seven posts at S. No. 9 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 3 and 17 temporary but likely to continue. One post at S. No. 19 temporary.

Seven posts (including two permanent posts) at S. No. 9 reserved for Scheduled Castes candidates. Four posts at S. No. 9 reserved for Scheduled Tribes candidates. Posts at S. Nos. 2 and 14 reserved for Scheduled Castes candidates who alone need apply. Post at S. No. 10 reserved for Scheduled Tribes candidates who alone need apply. Post at S. No. 6 reserved for Scheduled Castes candidates if available otherwise to be treated as reserved for Scheduled Tribes candidates. The permanent post at S. No. 19 reserved for Scheduled Castes candidates if available, otherwise to be treated as reserved for Scheduled Tribes candidates and failing both to be treated as unreserved.

Post at S. No. 1 reserved for Emergency Commissioned/Short Service Commissioned Officers, who were commissioned in the Armed Forces on or after 1-11-1962 but before 10-1-1968 or who had joined any pre-Commission training before the latter date but, who were commissioned after that date and are released/invalided owing to disability attributable to military service/due to be released, if such a suitable candidate is available; otherwise to be treated as unreserved.

1. One Lecturer in V.D. (likely to be re-designated as Lady Lecturer in V.D.), Department of Health, Ministry of Health & Family Planning. Specialists' Grade of the Central Health Service Class I. Pay Rs. 600—40—1000—EB—50—1300 plus non-practising allowance @ 50% of pay subject to a maximum of Rs. 600 p.m. Age limit 45 years. Qualifications essential (i) A recognised medical qualification included in the First or Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of educational qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Indian Medical Council Act, 1956. (ii) Post-graduate degree qualifications in V.D. e.g. M.D./M.R.C.P. with Dermatology as a special subject or equivalent. (iii) At least three years' experience as Registrar/Tutor/Demonstrator in the concerned speciality in a medical college/teaching institution.

2. One Senior Mining Geologist, Indian Bureau of Mines, Ministry of Steel & Mines (Department of Mines). Pay Rs. 700—50—1250. Age limit 45 years. Qualifications essential (i) Diploma of the Indian School of Mines & Applied Geology, Dhanbad or Master's degree in Geology or Applied Geology of a recognised university/institute or equivalent. (ii) Training in different aspects of prospecting for economic minerals and surveying. (iii) About six years' experience in detailed prospecting and proving of minerals specially lead, zinc, copper, coal and sulphur.

3. One Senior Scientific Offic

ఒంగోలు సమీపాన రైలు వంతెన స్టీపర్లకు నిప్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 16 : విజయవాడ—గూడూరు సెక్షన్‌లో మూరారెడ్డి పాలెం—ఒంగోలుస్టేషన్లమధ్య ఒక రైలు వంతెన స్టీపర్లపై ఆందోళనకారులు నిన్న ఉదయం కిరోసిన్‌పోసి నిప్పు పెట్టారు. కొత్తవ్యాగన్‌సెక్షన్‌వద్ద, మంటలను అదుపు జేసేలోగా రెండు స్టీపర్లు తగులబడి పోయాయి.

ఫిబ్రవరి 14వ తేదీన నూజిల్లా—గుంటూరు ఎక్స్‌ప్రెస్ బండిని ఆందోళనకారులు పిడపర్తివద్దకు, స్టార్టర్ సిగ్నల్‌వరకు వెళ్లిన ఆ బండిని వెనుకకు తీసుకురావలసివచ్చింది. గుంటూరు. నూజిల్లా ఎక్స్‌ప్రెస్ బండిని మొన్న ప్రొద్దాటూరు, గుంతకల్లు మధ్య రద్దు చేశారు.

పెదపట్లపాడు సిగ్నల్ కాబిన్ సమీపంలోని కెబిన్ క్రాసింగ్‌గేటు ఎత్తు మహిళలు నిన్న ఆందోళనకారులు మొన్న ఇక సుదరం చేసుకుని రైలుబండ్ల రాకపోకలకు అవరోధం కల్పించారు.

తేలప్రోలు స్టేషన్‌లో జనం ప్రవేశించి, స్టేషన్ రికార్డులు తగులబెట్టారు. గన్నవరం పెద్ద ఆటుపల్లి స్టేషన్ల మధ్య ఒక రైలు వంతెనపై పని చేస్తున్న సిబ్బందిని ఆందోళన కారులు అడ్డగించి, గ్యాంగ్‌మెన్‌వద్ద గల పనిముట్లను బలవంతంగా లాక్కున్నారు. శీఘ్ర పరిణామాలను ఎదుర్కొనవలసివస్తుందని వారిని బెదరించారు.

విజయవాడ—బందరు సెక్షన్‌లో రామవరప్పాడు—నిడమానూరు స్టేషన్లకు మధ్య రైలుకట్టపై అవరోధాలను రైల్వే సిబ్బంది లెలగించకుండా ఆందోళనకారులు అడ్డగించారు. ఒక బ్రూటిని స్వాధీనం చేసుకుని పైడు కాలువలోకి దానిని త్రోసివేశారు. ఇన్‌స్పెక్టరుని, అయిన సిబ్బందిని రాలినడకన నిడమానూరు తీసుకువచ్చారు. అక్కడ వారిని ఒక గంటసేపు అట్టే పెట్టి, ఆ తరువాత తోడ్పడు సిగ్నాన విజయవాడ వెళ్లనిచ్చారు.

ఇంతకుముందు హుబ్లి—ప్రొద్దాటూరు మధ్య మాత్రమే నడుస్తున్న హుబ్లి—గుంటూరు ఎక్స్‌ప్రెస్ బండిని ఇకపై హుబ్లి—గుంతకల్లు మధ్య మాత్రమే నడుపుతారు.

——o:o——

విజయవాడ, ఫిబ్రవరి 16 : ఆంధ్రప్రాంతంలో ఇన్నాళ్లుగా ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం సాగుతున్నా ప్రభుత్వ వైఖరిని సమర్థిస్తూ దూరంగా ఉన్న నాయకులు ఇకనైనా వాస్తవాన్గిగుర్తించి ఉద్యమంలో చేరాలని విజయవాడ వీరకాకాని సేవా సంఘంవారు కోరారు. ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రంను ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేక రాష్ట్రం మినహా వేరేమియూ ఆంధ్ర ప్రజలను సంతృప్తిపరచజాలదు.



12వ తేదీన విజయవాడ కాళేశ్వరరావు మార్కెట్టు వద్ద జరిగిన సభలో ప్రసంగిస్తున్న కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు

బలహీన వర్గాల పేరుతో ప్రకటనలపై విమర్శలు

విజయవాడ, ఫిబ్రవరి 16 : ఫిబ్రవరి 14వ తేదీ గల పత్రికల్లో శ్రీ బి. యస్. మూర్తి, ఎం.ఆర్. కృష్ణపగ్గిరావు పది మంది ఢిల్లీనుంచి విడుదల చేసిన ప్రకటన చదివి ఆశ్చర్య పోనివారుండరు. అందులో వారు తాము ఏ వెనుకబడిన, బలహీన, దళిత జాతుల వర్గాల ప్రతినిధులమని చెప్పుకొన్నారో, ఆ వర్గాల ప్రజలే ఆ ప్రకటన చూపిస్తున్నారు తప్పదు అని అంటూ విజయవాడ పట్టణ కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ యార్లగడ్డ రాజగోపాలరావు ఒక ప్రకటనలో యీకింది విధంగా తెలియజేస్తున్నారు.

ఉద్యమం ప్రారంభమైన నాటినుండి నేటి వరకు ఉద్యమ స్వరూప స్వభావాలను చూసి ఆకలింపు చేసుకొన్న వారెవరైనా ఆ అసందర్భపు ప్రకటనను గర్హించకుండా వుండరు. ఇన్నాళ్లుగా ఆంధ్రలోని 18 జిల్లాలలో వాడ వాడలా పూరేగింపులు, నిరాహార దీక్షలు, పికెటింగులు, సత్యాగ్రహాలు, అరెస్టులు, మహాసభలు లేని రోజు లేదని యీ ప్రకటన చేసినవారికి తెలిసి ఉండదు. రకరకాల వృత్తుల వారు, సంఘముల వారు మినహాయింపు లేకుండా యీ ఉద్యమంలో స్వచ్ఛందంగా తమకు తామై పూరేగింపుల రూపములో యితర రూపాలలోనూ పాల్గొని ఉద్యమానికి బలం తెచ్చారు. పలుచోట్ల జరిగిన సి. ఆర్. పి. దర్జన్య కాండలో ప్రాణాలు కోల్పోయిన వారిలో, క్షతగాత్రులైన వారిలో బలహీన వర్గాల వారు అధికముగా వున్నారు. ఉదాహరణకు పలుచోట్ల జరిగిన పూరేగింపులు నిరాహార దీక్షలు, వగైరా సందర్భాలలో ముస్లిములు, క్రైస్తవులు, చర్మకారులు, రజకులు, నాయీ బ్రాహ్మణులు, హరిజనులు గిరిజనులు, కూరగాయల వ్యాపారులు. తోళ్ల పరిశ్రమల వారు, వడ్రంగి పని వారు, తాపీ పనివారు, అద్దకం పని వారు, బూట్ పాలిష్ చేసుకొనేవారు, పాదరక్షల సంఘము వారు, వగైరా బలహీన వర్గాల వారు, వెనుకబడిన జాతుల వారు సహకారాన్నంతో పాల్గొని ముక్త కంఠంతో 'ప్రత్యేకాంధ్ర'యే తమ ధ్యేయమని స్పష్టముగా ప్రకటించారు. వాస్తవం అలా వుంటే యీ పది మంది నాయకులు, బలహీన వర్గాల వారికి దళిత జాతుల వారికి వెనుకబడిన వారికి, నోరెత్తే స్వేచ్ఛ లేదని అంటున్నారు. ఇది వాస్తవానికి విరుద్ధము. వారు ఏ వర్గాల వారికి ప్రాతినిధ్యం వహిస్తున్నామని చెప్పుకుంటున్నారో, వారికి యీ నాయకులు దూరమై పోయారని ఆ ప్రజలలోకి వచ్చి ప్రజాభిప్రాయాన్ని గమనించే మాత్రపు చిత్తశుద్ధి కూడాలేనిదిగా లోపించిందని స్పష్టమవుతున్నది. ఆ ప్రజల మధ్యకు రాగల ధైర్యము, చేవ ఉంటే ప్రజలకు దూరముగా వుండి యీ విధమైన అవాస్తవిక ప్రకటనలు చేయటం జరుగదు. వీరికి అధికారాలు, పదవులు తప్ప ప్రజలు వారి కోరికలు, మంచి చెడ్డలు ఏమీ పట్టవని ఇప్పటికే తేలిపోయింది.

ఆంధ్ర జిల్లాలన్నింటిలో దాదాపు నాలుగు నెలలుగా జరుగుతున్న యీ అసలైన ప్రజా ఉద్యమం వీరికి కేవలం రెండు జిల్లాలలోనే కనిపించింది. అక్కడ కూడా యీ ఉద్యమానికి ప్రజల మద్దతులేదని, వెనుకబడినవర్గాల వారికి తమ అభిప్రాయాలను వెలువరించగల స్వేచ్ఛ లేదని వీరి ఆరోపణ. ఇది దుస్సాహసం. లక్షలాది ప్రజలు, వారు వీరని లేక వివిధ వృత్తుల వారు కొనసాగించిన పూరేగింపుల, మహాసభల పరంపరలను వీరు కానలేక పోవడం వీరి మౌనపు ప్రవృత్తికి, రాజకీయ అంధత్వానికి, బధిరతకు నిదర్శనము.

ఇన్నాళ్లుగా ప్రజల ముఖం చూడక, ఎట్టి ప్రకటనా చేయక పూరుకుని,ఇప్పుడు యిట్టి ప్రకటనలు చేయడంలో అంతర్యం కేవలం కేంద్రం దృష్టిలో గొప్పవారై మన్నలను పొంది పదవుల పంపిణీ వ్యవహారాలలో భాగస్వామ్యం కోసం మాత్రమే అని ప్రజలు గమనించగలరు. ఇట్టి ప్రకటనలతో ఆంధ్ర ప్రజలను మోసం చేయటం తగదని వీటివల్ల తమ ప్రజలకు మరింత దూరమై పోవడం తథ్యమని హెచ్చరిస్తున్నాను.

———o:o———

బసిరెడ్డి ప్రభృతుల ఢిల్లీ యాత్ర

శ్రీ రాధాకృష్ణమూర్తి విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : ఆంధ్ర కార్యాచరణ సమితి సభ్యులైన ముగ్గురు మాజీ మంత్రులుపంతనాల కోసంఢిల్లీ వెళ్లడం ఆంధ్ర ప్రజలకు వారు చేసిన వాగ్దానాలకు విరుద్ధమని, ఆంధ్రజనసభ (హైదరాబాద్) అధ్యక్షుడు శ్రీ ఏ రాధాకృష్ణమూర్తి ఇవ్వాళ ఇక్కడ ఒక ప్రకటనలో విమర్శించారు.

వీరు ఢిల్లీ వెళ్లే ముందు శ్రీ సుబ్బారెడ్డి అనుమతి పొందారా అని ఆయన తన ప్రకటనలో ప్రశ్నించారు.

విద్యుత్ సిబ్బందికి ప్రజల సహాయం

సిబ్బంది సంఘ కార్యదర్శి విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 16 : విద్యుత్ ఎంప్లాయీస్‌యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. ఎస్. కామేశ్వరరావు ఒక పత్రికా ప్రకటనలో ఈ విధంగా తెలియ జేస్తున్నారు:

ఈ నాడు ప్రజల సహాయం ఎస్. ఇ. బి. సంస్థకు మాత్రమే పరిమితం కాబడుతుంది. అయితే ఈ ఉద్యమంలో ఆదినుండి నేటివరకు అనేక వేల సంఖ్యలో ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘాలు, మునిసిపల్ ఉద్యోగులసంఘం కాక 19 ఉన్నాయి. అందులో తొమ్మిది వేలపైగా ప్రాతినిధ్యం గల విద్యుత్ ఎంప్లాయీస్‌యూనియన్ ఒకటి. అయితే ప్రజలందు జేసిన సహాయం మాత్రం యీఉద్యోగులసమన్వయకార్యాచరణ సంఘం ద్వారా అన్ని ప్రధ్యోగ సంఘాలకు కనీసం అందుటలేదు సరికదా, వివిధ సంఘాలకు ఈఉద్యమకార్యక్రమాలపాలనిర్వహణకయ్యేకనీస ఆర్థిక సహాయం కూడ ప్రజల నుండివస్తున్న విధి నుండి అందటంలేదు. సభ్యులు నిస్పృహ నిరాశలకు లోనవుతున్నారు. ముఖ్యంగా ఎగువ దిగువ సీలేరు ప్రాజెక్టులో సమ్మె చేస్తున్న ఏడువందల మంది స్థైగా ఉద్యోగులు, విశాఖపట్టణం మొదలగు పట్టణాలలోని మా సంఘ సభ్యులకు ఏ విధమైన సహాయాలు అందలేదు. కొంత మంది నాయకులు అన్ని సంఘాలకు సహాయం జేస్తున్నామని చెప్పుచున్నారు. ఇది సత్యదూరం అందుచే సహాయాన్ని అందజేసే సంఘాలవారు, ప్రజలు, ఇతరులు వారి సహాయాన్ని, ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘం పేరుతో అనుమతి పొందినవారికే విరాళాలుగాని, ఋణ సహాయంగాని, అందజేయ వలెనని కోరుతున్నాము. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సిద్ధికొరకు సభ్యులు యావన్మంది చిత్తశుద్ధితో తుదివరకు పోరాడగలదని తెలియ జేస్తున్నాము."

———o:o———

శ్రీ గోల్వాల్కర్ ప్రకటనపై షెడ్యూల్డ్ కులాల నిరసన

విజయవాడ, ఫిబ్రవరి 15: షెడ్యూల్డు కులాల తెగలకు రాజ్యాంగబద్ధమైన హక్కులను కొనసాగించడం దేశ సమైక్యతకు హానికరమని అర్థికంగా వెనుకబడిన అన్ని వర్గాల వారి అభ్యున్నతికి కృషి చేయాలని ఆర్. ఎస్. ఎస్. నాయకులు శ్రీ ఎం. ఎస్. గోల్వాల్కర్ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఇతర కులాల అభ్యున్నతికి అడ్డుగ నిలచేది వారి ఆర్థిక దుస్థితి మాత్రమేనని, కాని షెడ్యూల్డు కులాలు తెగల అభివృద్ధికి ఆర్థిక దుస్థితి మాత్రమే కాక సాంఘిక అసమానత్వం కూడా అడ్డుగా నిలచిందని కృష్ణాజిల్లా నిమ్నజాతుల సంక్షేమ సంఘం కార్యదర్శి శ్రీ కె. రమణయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హిందూ సమాజంలో సవర్ణ హిందువులను, షెడ్యూల్డు కులాల వారిని కేవలం పేదరికం అనే కొలబద్దతో చూడడం సరయిన ఎత్తుగడ కాదన్నారు.

అసమానత్వానికి అసంయుక్తమత్వానికి మూల కారణమైన కులవ్యవస్థను నిర్మూలించాలన్నారు. అప్పుడు ఈ ప్రత్యేక సదుపాయాలు ఎవరు కోరారన్నారు.

———o:o———

మృతవీరుని కుటుంబానికి విరాళం

ఆంధ్ర యూనివర్శిటీ గ్రామ శిక్షణ సంఘము కార్యదర్శి శ్రీ కె. సాంబశివరావు తాము గుంటూరు కాల్పులలో మరణించిన శ్రీ జెట్టి శాంతిప్రసాద్‌గారి సతీమణి శ్రీమతి జెట్టి శేషరత్నంకు తమ సంఘం తరపున రు. 500 సహాయంగాఅందజేసినట్లు తెలియజేస్తున్నారు.

గుంటూరు మున్సిప్రముఖులుజనాబ్‌హాజి శలేమాన్‌ఖాన్‌గారి అధ్యక్షతన సమావేశమై ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రమును వెంటనే ప్రకటించాలని ఉద్యమాన్ని సమర్థిస్తూ తీర్మానించారు. వేరొక తీర్మానములో పృథనీరు లకు జోహార్లు అర్పిస్తూ పోలీసు కాల్పులను ఖండిస్తూన్నారు. శ్రీ రఘురామయ్య, శ్రీమతి విజయరామానుజం యిస్పటికైనా ప్రజా ఉద్యమంలో చేరాలని విజ్ఞప్తి చేయుచున్నారు.

ఈ క్రిందివారితో ఒక కార్యాచరణ సమితి ఏర్పడినది.

అధ్యక్షులు సర్వశ్రీ హాజీకిలేమాన్‌ఖాన్, ఎం. ఎ. గఫార్, ఉపాధ్యక్షులు : శ్రీ ఎం.అన్వర్ హుల్లా, కార్యదర్శి : మహమ్మద్ ఖలీప్, కోశాధికారి : జైనుల్లాబేగ్‌ఖాన్.

కర్నూలులో సామూహిక నిరాహార దీక్షలు

కర్నూలు, ఫిబ్రవరి 16 : మహారు 300 మంది ప్రత్యేకాంధ్ర ఉద్యమకారులు నిన్న యిచ్చట కొండారెడ్డి బురుజువద్ద సామూహిక పికెటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరిలో 100 మంది వరకు ఎన్.జి.వోలు నాల్గవ తరగతి ఉద్యోగులు వున్నారు.మోటారు,టాక్సీకార్మికులు, కర్నూలు వైద్య కళాశాల ఎన్.జి.వో.లు, మహిళా కళాశాల విద్యార్థినులు, మటన్ వర్తకులు, రజక యువజన సంఘాలు, కర్నూలు జిల్లా తెలుగు రచయితల సంఘం, జిలాపురం విద్యార్థులు పెద్ద పూరేగింపుగా రిలే నిరాహార శిబిరానికి వెళారు.

నిరాహారదీక్ష శిబిరంలో కార్యకర్తలను ఉద్దేశించి శ్రీ కె. వెంకటస్వామి ప్రసంగిస్తూ ఫిబ్రవరి 10 నుండి ప్రతిరోజు జరుగుతున్న సామూహిక నిరాహారదీక్షలను బట్టి చూస్తేనే వజాభిప్రాయం స్పష్టమవుతుందని పేర్కొన్నారు. (స్వ.వి.)

———o:o———

అంతర్వేదితీర్థం: 5 వేలు మించి యాత్రీకులు రానిస్థితి

నరసాపురం, ఫిబ్రవరి 16 : ప్రతి ఏడాది 2 లక్షల యాత్రీకులు స్థైగా పాల్గొంటూన్న అంతర్వేది తిరుణాళ్లలో ఈసంవత్సరం రాష్ట్ర ఉద్యమం కారణంగా 25 వేలు మించి యాత్రీకులు పాల్గొనలేదు.

ఆర్. టి. సి. వారు యాత్రికులకు ప్రత్యేక సదుపాయాలు చేయలేకపోవటం, ఇతర ప్రదేశాలనుండి మోటారు లాంచిలు వచ్చుటకు నిడదవోలు– నరసాపురం కాలువలో నీరు లేక పోవటం యాత్రికులు తిరుణాళ్లకు రాకపోవటానికి ముఖ్య కారణాలు. పనివారలందరు నిరవధిక సమ్మెలో యున్నందున నరసాపురం పాలక సంఘం కూడా ఏ విధమైన ఏర్పాట్లు చేయలేకపోయింది.

ఇచ్చటనుండి వెళ్లే యాత్రికులకు నరసాపురం, మార్టేరు, పెనుగొండ స్కాట్సు తోడ్పడ్డారు. (స్వ.వి.)

———o:o———

బందరు ఉపాధ్యాయుల ఊరేగింపు

బందరు, ఫిబ్రవరి 16 : బందరు పట్టణ ఉపాధ్యాయులు పెద్ద పూరేగింపుగా ఎం.ఎల్.సి. కోటేశ్వరరావు నాయకత్వాన బయల్దేరి వెళ్లారు. ఫ్రెంచ్‌పేటలో ఉన్న కేంద్ర ప్రభుత్వపు ఎస్. సి. సి. కేడెట్‌కోర్ కార్యాలయంపై ఆంధ్ర పతాకను జై ఆంధ్ర నినాదాల మధ్య శాసన మండలిసభ్యులు శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు ఎగురవేశారు. ప్రత్యేక రాష్ట్ర విభజన ప్రకటించే వరకు కార్యాలయం పనిచేయకుండా మూసివేయాలని పూరేగింపుగావెళ్లిన ఉపాధ్యాయులు కోరారు, కార్యాలయం మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. పూరేగింపు తెలుగు విద్యార్థి కార్యాలయం నుండి బయల్దేరి కోనేరు సెంటరుమీదుగా ముస్తాపురవీధులగుండా సాగింది. ఉపాధ్యాయుల ఆశయము ప్రత్యేకరాష్ట్రంలనే నినాదాలు చేశారు. పూరేగింపులో ప్రాథమిక పాఠశాల నుండి కళాశాల స్థాయి వరకు గల ఉపాధ్యాయులంతా పాల్గొన్నారు. (స్వ.వి.)

———o:o———

పెదకాకానిలో కార్యాచరణ సంఘం

పెదకాకాని, ఫిబ్రవరి 16: శ్రీ తాళ్ళూరు హనుమంతరావు అధ్యక్షుడు, శ్రీ ఆలూరు సాంబశివరావు ఉపాధ్యక్షుడు, శ్రీ సుంకర మురహరిరావు కోశాధికారి, శ్రీ మరు పూడి భాస్కరరావు కార్యదర్శి, శ్రీ ఉయ్యూరు హరనాథ్, శ్రీ లేళ్ళ శంకరరావులు సంయుక్త కార్యదర్శులు, శ్రీ ఉయ్యూరు వెంకటరావు కన్వీనరుగా పెదకాకాని గ్రామ కార్యాచరణ సంఘం ఏర్పాటయింది. సంఘం వారు ఉద్యోగుల సహాయార్థం విజయవాడ లక్ష్మీ ఫీలింగు వారు ఉచితంగా యిచ్చిన అదృష్టవంతులు సినిమాను ప్రదర్శించారు. శ్రీ కారుమంచి వెంకటసుబ్బయ్య తమ హోలులో ఉచితంగా ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఖర్చులు పోను రు. 1700 లు మిగిలాయి. శ్రీ ఆలపాటి రామస్వామి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ నల్లపనేని కోటేశ్వరరావు నల్లపాడు సమితి ఉద్యోగులకు అందజేశారు. నల్లపాడు సమితి కార్యాలయానికి రు. 250 లు, గుంటూరు జిల్లా సహకార శాఖకు రు. 250 లు యిచ్చారు. శ్రీ ఉయ్యూరు వెంకట్రావు వందన సమర్పణ చేశారు.

———o:o———

పాలకొల్లు ఆంధ్రసేన శపథం

పాలకొల్లు, ఫిబ్రవరి 11: ఆంధ్రులకు ఏ విషయంలో అన్యాయం జరిగిన ఆంధ్రసేన పోరాడుతుందనీ , ఆంధ్ర రాష్ట్రం సాధించే వరకు విశ్రమించబోదని పాలకొల్లు ఆంధ్ర సేన ఒక కరపత్రంలో పేర్కొన్నది.

ప్రత్యేకాంధ్ర సాధనకై ఆంధ్రసేన జరిపే పుణ్యకార్యాలలో పాల్గొనవలసిందిగా కూడా ప్రజలకు ఆంధ్రసేన విజ్ఞప్తి చేసింది

కేంద్రం పక్షపాత వైఖరి

కొమరగిరి విమర్శ

విజయవాడ, ఫిబ్రవరి 16 : ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం సమిష్టిగా కృషిచేస్తూ అరెస్టు అయినవారందర్ని విడుదల చేయకుండా శ్రీయుతులు పిన్నమనేని, చేబ్రోలు హనుమయ్య, అగస్టీనులను మాత్రమే విడుదల చేసి, శ్రీయుతులు జి. సి. కొండయ్య, తుమ్మల చౌదరి, వీరాచారి, వెంకయ్యనాయుడు, హరిబాబు ప్రభృతుల విడుదల చేయక పోవడం శోచనీయమని శ్రీ కొమరగిరి కృష్ణమోహన రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆంధ్రోద్యమ నాయకుల మధ్య బేధాభిప్రాయాలను సృష్టించడానికి ప్రభుత్వం పనిగట్టుకొని ప్రయత్నిస్తున్నట్లు కన్పడుతున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వ విభజించు పాలించు విధానానికి ప్రజలు మోసపోయే రోజులు ఏనాడో గతించాయన్నారు.

———o:o———

'మరింత కఠోర దీక్ష అవసరం'

విజయవాడ: ఫిబ్రవరి16 ఆంధ్రస్వతంత్ర యూత్‌ఫోరం నాయకులు శ్రీ పిన్నమనేని భూపతిరాయుడు, డా. రావెళ్ల సీతారామస్వామి సి. నరసింహారావుగారలు ఒకసంయుక్త ప్రకటన చేస్తూ, ముగ్గురు మాజీఆంధ్ర మంత్రుల ఢిల్లీయాత్రవిషయమై నదని, ప్రధాని అభిప్రాయాన్ని వీరేమాత్రము తెలుసుకోలేకపోయారని, కనీసం సి. ఆర్.పి, ఉపసంహరణ విషయంలో గాని డిటెన్యూల విడుదల విషయంలోగాని ఇతమిత్థమైన సహాయం వీరుపొందలేక పోయారని అన్నారు. వీరియాత్రవలన పరిస్థితిలో ఎటువంటి మార్పురాలేదని కేంద్రం మొండి వైఖరి అలావేవున్నదని ఈ చివరిఘట్టంలో ఆంధ్రప్రజలు మరింతకఠోరదీక్షతో నజ సంకల్పంతో ఉద్యమాన్ని నిర్వహించి కేంద్రం కళ్లుతెరిపించాలని వీరి ప్రకటనలో పేర్కొనారం చారు.

గుంటూరు మున్సిపల్ మినిస్టీరియల్ సిబ్బంది నాయకుని హెచ్చరిక

గుంటూరు, ఫిబ్రవరి 16 : ఆంధ్రోద్యమంలో అనేక కష్ట నష్టాల కోర్చి, ప్రజలు చూపుతున్న ధైర్యసాహసాలు, చేస్తున్న త్యాగాలు ఉద్యమానికి సారధ్యం వహించడానికి ముందుకు వచ్చిన నాయకులలో ప్రతిబింబించడం లేదనీ, వారు సమస్యకు శీఘ్రంగా పరిష్కారం సాధించే బదులు తీరుబడిగా వ్యవహరిస్తున్నారనీ, ఈ పరిస్థితులలో ప్రజలు ముఖ్యంగా సమ్మె చేస్తున్న ఉద్యోగులు నిరవధికంగా వేచి ఉండ జాలరనీ గుంటూరు మునిసిపల్ మినిస్ట్రీరియల్ సిబ్బంది సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ డి. ప్రసాదరావు ఒక ప్రకటనలో తెల్పారు.

నాయకులు ముఖ్యంగా శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఈ నెల 25వ తేదీలోగా సమస్యకు పరిష్కారం సాధించాలనీ, లేక పోతే సమ్మె చేస్తున్న ఉద్యోగులు, ఉద్యమం నుంచి విరమించుకుని, తిరిగి పనిలో చేరే విధముపై ప్రభుత్వంతో మంతనాలు ప్రారంభించవలసిన అగత్యం ఏర్పడుతుందని కూడా ఆయన వివరించారు.

———o:o———

బహుగుణ ప్రకటన ఆంధ్రసేన విమర్శ

జెంగులూరులో కేంద్రమంత్రి బహుగుణ పోస్టాఫీసులను, టెలిఫోను ఎక్స్ఛేంజిలను పునర్నిర్మించే ప్రసక్తి లేదని చేసిన ప్రకటన ప్రత్యేక ఆంధ్ర ఉద్యమకారులను బెదరించడము రెచ్చగొట్టడమేనని గుంటూరుజిల్లా ఆంధ్రసేన ప్రకటించుచున్నది. లోగడిట్లే రైల్వే స్టేషనుల విషయమై శ్రీ పాయ్ చేసిన ప్రకటనను ప్రత్యేక ఆంధ్ర ఉద్యమకారులను కవ్వించడమేనని ఆంధ్రసేన విమర్శించింది.

పురజనుల కోరికపై
నేటినుండి - మ్యాట్నీకో
విజయవాడ
డీలక్సులో 70 MM (A.C) లో
అనేక నగరాలలో వారాల తరబడి ప్రదర్శింపబడిన మహాత్తర చిత్రం.
వేర్ – ఈగిల్స్—డేర్
(70 MM)
WHERE - EA LES DARE

కేంద్రం ప్రత్యేక ఆంధ్రను సత్వరం ఏర్పాటు చేయాలి

— పీ లూ మో డీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 : ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకొని విపరీత జన నష్టాన్ని ప్రభుత్వ ఆస్తి నష్టాన్నీ నివారించాలని అఖిల భారత స్వతంత్ర పార్టీ అధ్యక్షులు పార్లమెంటు సభ్యులు శ్రీ పీలూమోడీ, నేడు పేర్కొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆందోళనను కొనసాగనీయటంలో ఏదయినా అర్థం ఉందా ? అని ప్రశ్నించారు.

ప్రజలు ఆందోళనకు దిగితేతప్పసామాన్యంగా ప్రభుత్వం అవసరమైన చర్య తీసుకొనేందుకు పూనుకోవటం కాదనటంలేదని ఆయన వివరించారు.

శాంతి భద్రతల పరిరక్షణ ధరల అదుపు నాగరికతగల ఏ ప్రభుత్వానికయినా ప్రధాన మయిన కర్తవ్యాలనీ యీ రెండిటి విషయంలోనూ కేంద్రప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందనీ శ్రీ పీలూమోడీ విమర్శించారు.

పర్వతనేని భీమయ్య కాలధర్మం

విజయవాడ, ఫిబ్రవరి, 16 : పర్వతనేని భీమయ్య (వార్డర్డ్ అకౌంటెంట్ బ్రహ్మయ్య సోదరుడు) 13వ తేదీన మాజిళ్ళలో కాలధర్మంచెందారు. వీరికి భార్య, నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

శుభమస్తు.
వివాహ మహోత్సవాహ్వానము
నా అన్నగారు, స్వర్గీయ అడివికొలను సాంబశివరావు (సబు జడ్జి) గారి జ్యేష్ఠ పుత్రుడు
చి॥ మల్లిఖార్జునసూర్యారావు B Sc., BE (Indian Airlins), మ. రా. శ్రీ కూచిమంచి వెంకటరామలింగేశ్వరరావుగారి ద్వితీయ పుత్రిక
చి॥ సౌ॥ జ్యోతిర్మయి B Sc కిన్నూ
22-2-1973 తేదీ ఉదయం గం. 10.43 నిలకు హైదరాబాదులో Old M. L. A. క్వార్టర్సు ఎదుటగల నెం 3-6-281 రు శ్రీ M కృష్ణమోహనరావు అడ్వొకేటుగారి యింట జరుగు వివాహమునకు యిదే శుభలేఖగా ఎంచి, బంధు మిత్రులెల్లరు విచ్చేయ ప్రార్థించుచున్నాను.
ఇట్లు
అడవికొలను సూర్యనారాయణరావు,
అడ్వొకేటు, ఏలూరు, తేది 15-2-73
Reception at Eluru on 24-2-73 at Hotel Madhulata Between 4 to 6 P.M.

సరికొత్త కాపీ
13-2-73 తేదీ నుండి
వైజయంతి టాకీస్ ... నర్సాపురంలో
క్రిక్కిరిసిన ప్రేక్షకులతో — అనుపమా వారి
ముద్దు బిడ్డ (గొప్ప సాంఘిక చిత్రం)
డైరెక్టర్: తిలక్ * మ్యూజిక్: పెండ్యాల
జగ్గయ్య, జమున, నాగయ్య, లక్ష్మీరాజ్యం మొ॥ వారు
ఉభయ గోదావరి జిల్లాలకు శ్రీలక్ష్మీగణపతి పిక్చర్స్, కాకినాడ.
త్వరలో కాకినాడ ... మెజిస్టిక్‌లో

లెబేసిడ్ 1000
మనుష్యులకు తక్కువ విషకరమై అన్ని చీడలను నివారించే నూతన కీటక సంహారిణి

లెబేసిడ్‌ను స్ప్రేయర్లతోనూ మిస్టు బ్లోయర్లతోనూ చల్లండి
మంచి పరిణామాలకు ప్రతీ డబ్బాలో వున్న కరపత్రాన్ని బాగా చదివి అందులో చెప్పిన ప్రకారం వాడండి.
లెబేసిడ్ ప్రత్యేకంగా కాయపుచ్చు పురుగులపై అమోఘంగా పనిచేస్తుంది.
ఇది బాగా నమ్మదగిన కీటక సంహారి
నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు
4/432 (764)


ఈ నాలుగూ కనక చేనులో ఉంటే
ఈ నాలుగూ—క్రాంప్టన్ పంపు, మోటారు, స్టార్టరు, స్విచ్‌ఫ్యూజ్. అది క్రాంప్టన్ ఎ.జి. పంపు కావచ్చు లేక మోనోబ్లాక్ పంపు కావచ్చును. సాంకేతిక దృష్టిలో సర్వోత్తమమైనది క్రాంప్టన్ మోటర్. ఈ మోటర్‌ను, సురక్షితంగా ఉంచటానికి, 'సింగిల్ పేజింగ్ ప్రివెంటర్'గల క్రాంప్టన్ 'డైరక్ట్ ఆన్ లైన్ స్టార్టరు', యింకా 'క్రాంప్టన్ స్టార్ డెల్టా స్టార్టరు', ఇన్సులేటెడ్ విద్యుత్ ప్రవాహపు పారుదలలో హెచ్చు తగ్గుల వలన, అరిగిన మీ పంపు మోటరు సెట్టు ఏ మాత్రం పాడు కాకుండా రక్షణ కల్పిస్తాయి. వీటితో బాటే క్రాంప్టన్ స్విచ్‌ఫ్యూజ్ కూడా లభించును.
ఇవి క్రాంప్టన్ గ్రీవ్స్ వారికి 75 సంవత్సరాల అనుభవానికీ, అసమానమైన పనితనానికీ నమూనాలు.
కాంప్టన్ గ్రీవ్స్
గాదెలు సమృద్ధిగా నిండుతాయి

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.